మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK
M.Sc B.Ed
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp :9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి


# మనం
జనంకోసం అక్షర యజ్ఞం...

ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు

04 బుధవారం ఫిబ్రవరి 2026 పేజీలు:8


## ఐ ఎఫ్ ఆర్ కు బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దండి.

### -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్




విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3: అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) కు దేశ విదేశాల నుండి ఎంతోమంది అతిధులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఫిబ్రవరి 15నుండి జరుగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొరకు జీవీఎంసీ పనులపై ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాలను జీవీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ ముందుగా ఆర్కే బీచ్ వద్ద ఒక పొర వేసిన బీటీ రోడ్డును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న నిర్వహించే



ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు ఎంతోమంది దేశ విదేశాల నుండి అతిధులు వస్తారని అందుకు విశాఖ బీచ్ రోడ్డును ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించామన్నారు. బీచ్ రోడ్డులో , బీచ్ లో వ్యర్ధాలు లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని, బీచ్ క్లీనింగ్ మిషన్ల సహాయంతో ఇసుకలోని వ్యర్ధాలను ఎప్పటికప్పుడు తొలగించాలని , రాత్రి పారిశుధ్య పనులపై నిత్య పర్యవేక్షణ జరపాలని ప్రజా ఆరోగ్య అధికారులను ఆదేశించారు. విద్యుత్ దీపాలు, సోలార్ లైటింగ్ అన్ని పూర్తిస్థాయిలో వెలిగేలా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ తగిన చర్యలు చేపట్టాలని, ఫుట్ 10లో

## గాజువాక నియోజకవర్గ అభివృద్ధిపై క్షేత్రస్థాయి పర్యటన.

### వీఎంఆర్డీఏ కమిషనర్‌తో కలిసి ప్రాంతాలను పరిశీలించిన పల్లా





10లో

## మూడు ప్రత్యేక కార్యక్రమాలపై సిపి సమావేశం





**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3:** ఈ నెల 14 నుండి 25 వరకూ విశాఖ నగరంలో ప్రతిష్టాత్మకంగా మూడు కార్యక్రమాలు ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ క్లేవ్ అఫ్ చీఫ్స్ నిర్వహించనున్న నేపథ్యంలో నగర కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, అన్ని శాఖలతో కలిసి సమావేశం నిర్వహించారు.నగర పోలీసు ఉన్నతాధికారులతో పాటుగా, నేవి అధికారులు, బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అధికారులు, ఎయిర్ పోర్టు, సీ పోర్టు అధికారులు, సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారులు, ఫిషరీస్ శాఖ అధికారులు, రైల్వే పోలీసు అధికారులు, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు, నగర ట్రాఫిక్ అధికారులు, ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, సంబంధిత సీఐ లు పాల్గొన్న ఈ సమావేశం నందు ఐ.ఎఫ్.ఆర్, మిలాన్, ఐయాన్స్-కాన్ క్లేవ్ అఫ్ చీఫ్స్ కార్యక్రమాలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖలను సమన్వయపరచుకుంటూ నిర్వహించడానికి కావలసిన చర్యలపై చర్చించిన పోలీసు కమిషనర్ పలు అదేశాలు జారీ చేశారు ఈ సమావేశం లో ప్రధానముగా ఇమ్మిగ్రేషన్ పై, పోలీసు బందోబస్తూ పై, భద్రత పై, కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలపై, పార్కింగ్ ప్రాంతాలపై, నో-డ్రోన్ జోన్ పై, పలు దేశాల ప్రతినిధుల రాక పోకల పై, విశిష్ట అతిధుల సందర్శనలపై, ముఖ్య కార్యక్రమాలు, ముఖ్య అతిధులపై, ముఖ్య అతిధుల రోడ్డు మార్గాలపై, ఇతర అంశాలపై చర్చలు జరిపి తగు కార్యాచరణకు ప్రణాళిక రూపొందించారు.

# మంచు కొండలా కరుగుతున్న 'గుండాల' ఇసుక గుట్టలు...

- ◆అక్రమ ఆధార్ లతో అడ్డగోలుగా బుకింగ్.
- ◆అర్ధరాత్రి చీకటి మాటున తెలంగాణ కు తరలింపు
- ◆పేదింటి కలను కబళిస్తున్న ఇసుక మాఫియా!
- ◆అధికారుల నిర్వాకం తో కూటమి కి చెడ్డపేరు
- ◆ఆధార్ తో ఆన్ లైన్- నిజమైన లబ్ధిదారులేనా?



ఎదుర్కొన్న విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే. ఆ బాధను స్వయంగా గమనించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల ఇల్లు కట్టుకునే కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చారు.

**భారమని తెలిసినా ఉచితం**

లోటు బడ్జెట్‌లో ఉన్నా సరే... ప్రభుత్వానికి భారం అవుతుందన్న విషయం తెలిసినా సరే... పేదవాడి ఇంటి కల నిజమవ్వాలని అన్న విజనరీ ఆలోచనతో కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను అందించే నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి రాష్ట్ర ప్రజలే కాదు... ఇతర రాష్ట్రాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేశారు.

కానీ...

**ప్రభుత్వం ఉద్దేశం ఒకటైతే...** జరుగుతున్న వాస్తవం మాత్రం మరొకటిగా మారింది.ఆంధ్ర,తెలంగాణ సరిహద్దులో ఇసుక మాఫియా రాజ్యం మేలటం దానికి పెద్ద అడ్డుకట్టగా మారింది.ఆంధ్ర,తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన గుండాల ప్రాంతంలో పేదలకు ఇసుక అందించాలనే ఉద్దేశంతో ఇసుక గుట్టలుగా నిల్వ చేసి, ప్రజల చేత ప్రజా నిర్ణయించింది. ఈ క్రమంలో స్థానిక సొసైటీలను ప్రోత్సహించి, వారి ద్వారా లబ్ధిదారులకు ప్రతి ఇంటికి ఉచిత ఇసుక చేరాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. అయితే...ఈ వ్యవస్థలోకి ఇసుక మాఫియా చొరబడింది. **ధనబలంతో,దౌర్జన్యంతో భయపెట్టి...** కొన్ని సొసైటీలను తమకు అనుకూలంగా మలుచుకున్నారనే ఆరోపణలు ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారుతోంది.

రెవెన్యూ -పోలీసు - సొసైటీ...

**మూడు వ్యవస్థలూ నిర్వీర్యమా?**

నిజానికి ఇసుక పంపిణీపై పర్యవేక్షణ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జరగాలి. కానీ అదే శాఖ కూడా మాఫియా ఒత్తిడికి తలవంచిన పరిస్థితి ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన పోలీసు వ్యవస్థ కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందన్న ఆరోపణలు ఈ ప్రాంతంలో జగమెరిగిన సత్యం.లబ్ధిదారులు ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఇసుక తీసుకోవాల్సి ఉండగా ఈ మాఫియా మాత్రం బయోమెట్రిక్ విధానం లేకపోవడం వల్ల తెలియని ఆధార్ కార్డులతో ఆన్లైన్ చేసి రాత్రికి రాత్రే ఇసుకను లారీల్లో లోడ్ చేసి కొద్దీ దూరంలో ఉన్న తెలంగాణ రాష్ట్రం లోని భద్రాచలంకు తరలిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

**పేదలకు 15% కూడా దక్కని ఇసుక**

ప్రభుత్వం ఇచ్చే ఇసుకలో 15 శాతం కూడా స్థానిక పేదలకు అందడం లేదన్నది అత్యంత ఆందోళన కలిగించే అంశం.దీంతో ఈ ప్రాంతం ఇసుక ద్వారా లబ్ధి పొందడం పోయి.భారీగా నష్టపోతోంది.ప్రతిసారీ వరదలు వచ్చినప్పుడు సారవంతమైన భూమి కొట్టుకుపోవడం వల్ల నదులు లో ఇసుకగా మారి సారవంతమైన భూములు సౌడు నేలలగా క్రమంగా మారిపోతున్నాయి .**ఇసుక పంపిణీలో పారదర్శకత ఉందా?** బయోమెట్రిక్ ,సీసీ కెమెరాలు లేకపోవడం ఇటువంటి లోటుపోటులను ఆసరాగా భారీ వాహనాలలో ఇసుకను నింపి అర్ధరాత్రి తోలకాలతో కోట్లు సంపాదిస్తూ పేదవాడికి అవసరమైన చిన్న ట్రాక్టర్లకు లోడింగ్ చేయకుండా ఇబ్బందులు గురి చేయడమే కాక కూటమి ప్రభుత్వం యొక్క పేదవాడి ఆశలకు గండి కొడుతున్న ఆ లోడింగ్ వ్యవస్థను తీసివేయాలని పలువురు కోరుకుంటున్నారు. అంతేకాదు ఆ చుట్టుపక్కల గ్రామాలలో అర్ధరాత్రి వాహనాలు పెద్ద శబ్దాలతో వెళ్లిపోతుంటాయి ఆ ప్రాంతంలో ప్రజలు నిద్రకు నోచుకోని రాత్రులు ఎన్నో ఇలా పక్క రాష్ట్రాలకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నా. ..ప్రజలు నోరు 6లో

# కొబ్బరికాయల లడ్డుప్రసాదాలు టెండర్ బహిరంగ వేలం





**మనం న్యూస్ కూనవరం మండలం:** గొమ్ముగూడెం గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి దేవస్థానం కుమార్ స్వామి గుట్ట వద్ద మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నాడు కొబ్బరి కాయల టెండర్ బహిరంగ వేలం లడ్డుప్రసాదాలు కూడా వేలం వేయడం జరిగింది కొబ్బరికాయల పాట భద్రాచలం కు చెందిన చిన్నారి 41000కి దక్కించుకోవడం జరిగింది. లడ్డు ప్రసాదాలు పిక్క నాగరత్నం 27,500 దక్కించుకోవడం జరి గింది. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ దాసరి నాగేశ్వరావు కూనవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పెన బోయిన నాగరాజు పలాంటి వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మన్యంలో తగ్గిన చలిపులి పెరిగిన మంచు తెరలు





**చింతపల్లి మనం ప్రతినిది ఫిబ్రవరి 3 :** చింతపల్లి మన్యం ప్రాంతంచింతపల్లి మన్యం ప్రాంతంలో గత కొన్ని రోజులుగా సింగిల్ డిజిట్‌లో నమోదైన చలిపులి తాజాగా డబల్ డిజిట్‌కు చేరడంతో చలి తీవ్రతలో స్వల్ప ఉపశమనం కనిపిస్తోంది. అయితే ఉష్ణోగ్రతలు కొంత పెరిగినా, మంచు తెరలు మాత్రం గతంతో పోలిస్తే మరింతగా కమ్మేస్తున్నాయి. ప్రత్యేకించి తెల్లవారుజామున నుంచి ఉదయం 10 గంటల వరకు దట్టమైన మంచు విస్తరించడంతో దగ్గరకు వస్తే గానీ ఎదురుగా ఉన్న దృశ్యాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటల నుంచి 10 గంటల లోపు కూడా సూర్యుడి జాడ కనిపించక పోవడంతో మన్యం ప్రాంతం మొత్తం పొగమంచు కమ్మిన వాతావరణాన్ని తలపి స్తోంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు ఆందోళన కు గురవ్వు తున్నారు. రహదారులపై ప్రయా ణించే వాహనదారులు అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవ సరం ఉంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు నెమ్మదిగా ప్రయాణించాలి. ఉదయం వేళల్లో లైట్లు వెలిగించి ప్రయాణించడం, అవసరం లేని ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు.
అలాగే వృద్ధులు, చిన్నపిల్లలు ఉదయం తొందరగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసు కోవాలని, చలివాతావరణంలో తగిన రక్షణ చర్యలు పాటి ంచాలని వైద్యులు సూచిస్తున్నారు. రైతులు కూడా పొలాలకు వెళ్లే సమయంలో మంచు కారణంగా జారిపడే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మొత్తంగా చలిపులి కొంత తగ్గినప్పటికీ, మంచు ప్రభావం ఇంకా కొనసాగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవ సరమైన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# ప్రకృతి వ్యవసాయ సాగు భూముల్లో భూసార పరీక్షలు

**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి ఫిబ్రవరి 3 :** మండలం లోనీ అన్ని గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ చేసీ భూముల్లో భూసార పరీక్షలుమట్టి నీ ఏ విధంగా భూమి నుండి సేకరించాలనే విధానం పై అవగాహన కల్పించటం జరిగింది. నేషనల్ మిషన్ ఆన్ న్యాచురల్ ఫార్మింగ్‌లో భాగంగా మండలంలో గల సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ లకుమంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. మన మండలంలో 1300 భూసార పరీక్షలు చేయాలి. మట్టి నమూనాలు సేకరించిన తరువాత ల్యాబ్ నాకు పంపించటం, పరీక్ష ఫలితాలవిశ్లేషణ అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం లో వాడే కాషాయాలూ. ఏ విధంగా ఎంత వరకు వాడాలి అనేది సూచించడం జరుగుతుంది. అప్ నందు ఏ విధంగా నమోదు చెయ్యాలి., ఆన్లైన్ వివరాలు ఏ విధంగా పొందు పరచాలి అనే విషయాలు సిబ్బందికి వివరించటం జరిగింది., ఇది రైతులకి ఎంతో ఉపయోగ పడే కార్యక్రమం., ఈ శిక్షణ కార్యక్రమంలో




సిబ్బంది. వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు. జంగం సరిగాలో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

# రాజ ముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

**మనం న్యూస్ ఆముదలవలస :** ఆముదాలవలస నియోజక వర్గంలోని సరుబుజ్జిలి మండలం లోద్దల కాగితపల్లి గ్రామంలో భూమి యాజమాన్యపు హక్కులు కల్పిస్తూ పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆముదాలవలస శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన రైతులకు భూమి యాజమాన్యపు హక్కు పత్రాలు, పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, రైతుకు భూమిపై స్పష్టమైన హక్కు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని అన్నారు. భూమి సంబంధిత సమస్యల వల్ల సంవత్సరాల తరబడి రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు శాశ్వత పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. రైతు చేతిలో పాస్ పుస్తకం ఉంటే బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వశీలో భూ సర్వే సరిగ్గా జరగకపోవడం వలన భూ వివాదాలు, రికార్డుల లోపాల వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని, వాటిని సరిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. భూమి హక్కులు కేవలం పత్రాలు కాదు రైతుకు భరోసా, భవిష్యత్తుకు భద్రత అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ



కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివాల సూర్యం మండల అధ్యక్షులు అంబాలా రాంబాబు ,స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు,రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ భూమిపై స్పష్టమైన హక్కులు కల్పించినందుకు ఎమ్మెల్యే కూన రవికుమార్ , ప్రభుత్వంకు కృతజ్ఞతలు తెలిపారు.

# మీ ప్రయాణం సురక్షితం - మీ ప్రాణం అమూల్యం

## -ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి మనం బ్యూరో ఫిబ్రవరి 3 :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా, వాహనదారులు విధిగా భద్రతా నియమాలు పాటించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పిలుపునిచ్చారు. ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అనకాపల్లి జిల్లాలో 2025 సంవత్సరంలో 220 మంది ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణించారు. హెల్మెట్ ధారణ: ప్రాణ రక్షణ కవచం?రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారిలో సుమారు 50% మంది ద్విచక్ర వాహనదారులే ఉంటున్నారని, తలకు బలమైన గాయాలు కావడమే ఇందుకు ప్రధాన కారణమని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు.?ద్విచక్ర వాహనదారులు: నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. గణాంకాల ప్రకారం, హెల్మెట్ లేకపోవడం వల్ల ఏటా సగటున 2,500 – 3,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. హెల్మెట్ ధరిస్తే ఈ మరణాలను 80% వరకు నివారించవచ్చు.
**చట్టపరమైన నిబంధనలు – మీ భద్రత కోసమే** పోలీసు తనిఖీలు జరిమానాలు ప్రజలను ఇబ్బంది పెట్టడానికి కాదని, ప్రతి వాహనదారుడు క్షేమంగా ఇంటికి చేరాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్: నైపుణ్యం లేని డ్రైవింగ్ ప్రమాదాలకు దారితీస్తుంది. ఇన్సూరెన్స్ పాలసీ: ప్రమాద సమయంలో ఆర్థిక భరోసా కోసం ఇది అత్యవసరం. ప్రమాదాలకు ప్రధాన 9 కారణాలు (ఎస్పీ హెచ్చరిక): ఈ క్రింది తప్పులు చేయకుండా ఉండాలని



ఆయన కోరారు. ఓవర్ స్పీడింగ్ మరియు అజాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం. మద్యం సేవించి వాహనం నడపడం రాంగ్ రూట్‌లో వాహనాలు నడపడం. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడటం. ట్రిపుల్ రైడింగ్. అలసటతో లేదా నిద్రమత్తులో సుదీర్ఘ ప్రయాణాలు చేయడం.
బైక్ మీద బయలుదేరిన మనిషి తిరిగి క్షేమంగా ఇంటికి వచ్చే వరకు కుటుంబ సభ్యులు ఆందోళనతో ఎదురుచూస్తుంటారు. మీ నిర్లక్ష్యం మీ కుటుంబానికి తీరని లోటును మిగిల్చకూడదు. రోడ్డు నియమాలు పాటించండి – ప్రాణాలు కాపాడుకోండి.

# శంభువానిపాలెంలో ఘనంగా జరిగిన శ్రీశ్రీ పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం

**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలం గల రైవాడ పంచాయతీ శంభువానిపాలెం గ్రామంలో శ్రీ శ్రీ పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది ఊరు ప్రజలంతా అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం జరిగిన ఎడ్లు పరుగుల పందెంలో గెలుపొందిన వారు మొదట బహుమతి లక్కవరం రెండో బహుమతి వావిలపాడు మూడో బహుమతి దేవరాపల్లి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన అనకాపల్లి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కాణిపాక టెంపుల్ డైరెక్టర్ అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు చల్లా



నానాజీ కృష్ణవేణి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు వీక్షించారు.

# జీ రామ్‌జీ ఉపాధి పథకం పై విష ప్రచారం నమ్మొద్దు : బీజేపీ

**ఉపాధి హామీకి కొత్త ఊపిరి**

**రోజు కూలి వేతనం మరో 50 రూపాయలు పెంపు.**

**100 రోజుల కు అదనంగా మరో 25 రోజులు జోడింపు .**

**ఏడు రోజుల్లోనే వేతనం**

**ఆరు నెలలకు ఒకసారి సోషల్ ఆడిట్**

**మోడీ నేతృత్వంలో పేదలకు భరోసా : బీజేపీ నాయకుల ప్రకటన**



**చింతూరు, మనం న్యూస్ ఫిబ్రవరి 3:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకానికి (జీ రామ్‌జీ)గా పేరు మార్చి మరింత బలోపేతం చేయడం హర్షణీయమని, ఈ పథకంపై కొన్ని రాజకీయ పార్టీలు కావాలనే విష ప్రచారం చేస్తున్నాయని వాటిని ప్రజలు నమ్మొద్దని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం వెంకయ్య, బీజేపీ చింతూరు మండల మాజీ అధ్యక్షులు దాసరి వెంకట సూర్య రమణారెడ్డి స్పష్టం చేశారు.వంద రోజుల ఉపాధిని 125 రోజులకు పెంచడమే కాకుండా, రోజుకు ఇచ్చే కూలీపై అదనంగా రూ.50 పెంపు చేయడం ద్వారా పేదలకు పెద్ద ఊరటనిచ్చిందని వారు తెలిపారు. వ్యవసాయ సీజన్‌లో కాకుండా, వ్యవసాయం లేని రోజుల్లో కూడా 125 రోజులు ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇప్పటివరకు ప్రతి 15 రోజులకు ఇచ్చే వేతనాన్ని మార్చి, ఏడు రోజుల్లోనే కూలీ చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరం రెండుసార్లు, ఆరు నెలలకు ఒకసారి సోషల్ ఆడిట్ నిర్వహించే విధంగా పారదర్శకతను పెంచిందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ప్రజాహిత నిర్ణయాలను చెడుగా చిత్రీకరించి రాజకీయ లబ్ధి పొందాలన్న ప్రయత్నాలు సాగవని, అలాంటి విష ప్రచారాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ సారథ్యంలో ఎన్డీఏ కూటమి విజయ డంకా మోగించడం ఖాయమని, దీనికి తిరుగులేదని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు కోట్ల వెంకన్న, మహిళా నాయకురాలు జారే బోజ్జమ్మ, శ్యామల లక్ష్మణరావు, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలలో కాంస్య పతాకం సాధించిన రవి ప్రతాప్



**అనకాపల్లి/చీడికాడ మనం బ్యూరో ఫిబ్రవరి 3** : సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలో ఉంటూ తనకంటూ గుర్తింపు తెచ్చుకొని గ్రామంతో పాటు రాష్ట్రానికి కూడా గుర్తింపు తేవాలని సదుద్దేశంతో జాతీయస్థాయిలో జరిగిన పోటీలలో 3వ స్థానం సాధించి కాంస్య పతకాన్ని సాధించారు. 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 2 వరకు రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్ నందు పటేల్ స్టేడియంలో నిర్వహించిన 7వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం బయలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ అదనపు సమయంలో అథ్లెటిక్స్ క్రీడలలో నైపుణ్య సంపాదించి నేడు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఏ రవి ప్రతాప్(50) విభాగంలో 100 మీటర్ల హడ్డిల్స్ పరుగునందు తృతీయ స్థానంలో నిలిచికాంస్య పతకం సాధించారు. ఈ సందర్భంగా రవిప్రతాప్ విలేకరులతో మాట్లాడుతూ ఈ పోటీలలో దేశం నలుమూలల నుంచి 18 రాష్ట్రాల నుండి సుమారుగా రెండు వేలు మంది క్రీడాకారులు పాల్గొన్నారని అందులో తను తృతీయ స్థానంలో నిలిచి పథకం సాధించడం జరిగిందన్నారు ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థులలో కూడా క్రీడాస్ఫూర్తిని నింపు తానన్నారు.

# మూల పర్ర గ్రామాన్ని కాళి చేయించడాన్ని నిలుపు దల చేయాలి



**అనకాపల్లి/ చీడికాడ మనం బ్యూరో ఫిబ్రవరి 3 :** మూలపర్ర గ్రామాన్ని అదికారులు బల వంతంగా కాళి చేయించ డాన్ని వెంటనే నిలుపు దల చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న డిమాండ్ చేసారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ నక్కపల్లి మండలం అమలా పురం పంచాయతీ మూలపర్ర గ్రామాన్ని గతంలో ప్రభుత్వం ఎపిఐఐసి పేరు చేప్పి భూసే కరణ చేసిందన్నారు అభూములను నేడు ఆర్ సి ఎల్ ఆర్ నిప్పున్ మిట్టల్ కంపెనీ కి ప్రభుత్వం భూములు కెటాయింపులు చేసిందని తెలిపారు,మూల పర్ర గ్రామానికి బోదిగాళం వద్ద వీరికి పునరావాసం నిమిత్తం ఇళ్ళు స్థలాలు కెటాయింపులు చేసారని తెలిపారు. అయితే ఇప్పటి వరకు నిర్వాసితులు ఎవరు ఇళ్ళులు నిర్మించుకోలెదన్నారు. 2010 నుండి ఇప్పటి వరకు అనేక కోర్టు అవంత రాలుతో భూసేకరణ జరిగిందన్నారు ఇప్పుడు ప్రభుత్వ ఈ గ్రామాన్ని హఠాత్తుగా కాలి చేయాలని యంత్రాలు పట్టుకుని ఆదికారులు బిల్డింగ్‌లు పడ గోట్టడానికి సిద్ధం కావడం విడ్డూరంగా ఉందన్నారు. చట్ట ప్రకారం ప్రతి కుటుంబానికి 18 సంవత్సరాలు దాటిన వారి అందరికీ ఎనిమిది లక్షల తోంభై ఎనిమిది వేలు రూపాయలు ప్యాకేజీ ఇవ్వవలసి ఉండగా ఇల్లు కాలి చేసి వెళ్తే కుటుంభం లో ఒక్కరికీ మాత్రమే ప్యాకేజీ ఇస్తామని అదికారులు చేప్పడం అన్యాయమన్నారు. 18 సంవత్సరాలు దాటిన వారు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ఈప్యాకేజీ ఇవ్వాలని,, అలా ఇస్తామని గతంలో భూసేకరణ చేసినప్పుడు ప్రభుత్వ,, ఆదికారులు చేప్పారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ మాట మార్చి ఆర్ సి ఎల్ ఆర్ నిప్పున్ మిట్టల్ కు భూములను కట్ట బెట్టడం కోసం బలవంతంగా మూలపర్ర గ్రామాన్ని కాలి చేయి స్తున్నారని ఇది అత్యంత దుర్మార్గ మన్నారు ప్రభుత్వ పునరావాసం బాదిలకు అందరికీ ప్యాకేజీ ముందుగా ఇచ్చి ఇల్లు నిర్మంచుకునే వరకు అవకాశం కల్పించి ఇల్లులు కాలి చేయించాలని అలా కాకుండా బలంతంగా కాలి చేయించ చట్ట విరుద్ధం అవుతుందని వెంటనే ఇల్లులు పడ గోట్టడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు,లెదంటే ప్రభుత్వ అదికారులు తగిన మూల్యం చేల్లించక తప్పదని హెచ్చరించారు.



# రైతులకు జాతీయ అభివృద్ధి పథకంపై అవగాహన యాత్ర




**చింతపల్లి మనం ప్రతినిధి, ఫిబ్రవరి 3:** అల్లూరి సీతా రామరాజు జిల్లాలో రైతుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనెగింజల అభివృద్ధి పథకంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించే యాత్రను చింతపల్లి పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత ప్రారంభించారు. చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల నుంచి ఎంపిక చేసిన రైతులను పెద్దాపురం, రాజమండ్రి, కడియం, కల్వచర్లలోని కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే )లకు తీసుకెళ్లి పూల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్, స్ట్రాబెరీ, ఆవకాడ, చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ పంటలను గిరిజన ప్రాంతాల్లో సాగు చేసి రైతులు అధిక ఆదాయం పొందేలా ప్రోత్సహించడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. రూ. 1,50,000 వ్యయంతో నిర్వహిస్తున్న ఈ అవగాహన యాత్ర రైతులకు నూతన సాగు పద్ధతులు, ఆధునిక సాంకేతికత పై దిశానిర్దేశం చేయనుందని సర్పంచ్ దురియా పుష్పలత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీబీవీ తిరుమలరావు, చింతపల్లి మండల వ్యవసాయ అధికారి మధు సూదన్‌రావు, జీకే వీధి మండల వ్యవసాయ అధికారి డి.గిరిబాబు, సంబంధిత అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఈనెల 5న జరగనున్న ధర్నా విజయ వంతం చేయండి




**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి ఫిబ్రవరి 3 :** ఫిబ్రవరి 5న మండల కార్యాలయాలలో జరిగే ధర్నాకు పాల్గొని విజయవంతం చేయాలని బుసిపుట్టు వారపు సంతలో సిపిఎం బృందం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కొర్రాత్రినాధ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం బలోపేతం చేసి నిధులు పెంచాలని ,జి రాంజీ పథకం రద్దు చేయాలని ప్రభుత్వనికి డిమాండ్ చేశారు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీ రాంజీ జీ పథకం ప్రకారం 125 రోజులు పని దినాలు కల్పిస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం,మొన్న ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్లో కేవలం 95 వేల కోట్లు రూపాయలు మాత్రమే కేటాయించడం అంటే పేద ప్రజలను మోసం చేయడమే అవుతుంది,అందుకు సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలి,రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు, మండల కమిటీ సభ్యులు ఎంఎం శ్రీను,కె.నర్సయ్య మాట్లా డుతూ పీఎం జన్‌మన్ ఇల్లులకు ధరలకు అనుగుణంగా ఇల్లు యూనిట్ కాస్ట్ పెంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు పోరాట ఫలితంగా పివి టిజి వారికి లక్ష,జనరల్ కేటగిరీకి 75 వేల రూ,వెంటనే విడుదల చేయాలని, సక్రమంగా బిల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు, అందుకు పై సమస్యలు పరి ష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న మండల కార్యాలయాలలో జరిగే ధర్నాకు ప్రజలు పాల్గొని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు, ఇందులో నాయకులు వి.సుబ్బారావు, కె.రాజారావు ,కె.త్రినాథ్, సాధురాం,జంబ్రీ పాల్గొన్నారు.

# రామానంద్ గిరి జీవిత పుస్తకావిష్కరణ



**అనకాపల్లి/చీడికాడ మనం బ్యూరో ఫిబ్రవరి 3 :** అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని.జి కొత్తపల్లి వద్ద గల ఆశ్రమ గురువు నిర్వాహకులు రామానందగిరి నీ శాలువా బొకేలతో ఘనంగా సత్కరించారు. మండలం జి కొత్తపల్లి గ్రామంలో గల నిత్యానంద ఆశ్రమం లో నిర్వాహకులు గా ఉంటున్న, ఆయన సేవలకు గాను రామానందగిరిని గ్రామ సర్పంచ్ కొల్లి సూర్య నాయుడు , గ్రామ మాజీ ఎంపీటీసీ కొల్లి అప్పలనాయుడు, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో రామానంద గిరిని మంగళవారం సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూరి నాయుడు మాట్లాడుతూ రామానందగిరి కొత్తపెల్లి నిత్యానంద ఆశ్రమంలో ఆధ్యాత్మికంగా ఉన్నతమైన జీవితాన్ని నిర్మలమైన మనసుతో భక్తి శ్రద్ధలతో ఆశ్రమంలో కొలువై ఉండి జీవనం సాగిస్తూ ఆదర్శప్రాయంగా ఉన్నారనీ, అంతేకాకుండా అతని జీవితం విధానం పై రామానంద్ గిరి జీవిత చరిత్ర పుస్తకాన్ని ప్రచురించడం జరిగిందనీ,తన జీవిత పుస్తకాన్ని మంగళవారం ఆవిష్కరించడం జరిగిందని ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని భావిస్తున్నట్టు తెలిపారు కార్యక్రమంలో దోగ్గ మంగు నాయుడు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తమ్మినేని ఉషారాణి ఆధ్వర్యంలో ఘనంగా జేసిఐ నేషనల్ ప్రెసిడెంట్ భరత్ ఆచార్య జన్మదిన వేడుకలు..



**మనం న్యూస్ శ్రీకాకుళం :** సమాజంలో ఉన్న యువత వ్యక్తిత్వ వికాసానికి, పేదవారు తమ కాళ్ళ మీద తాము నిలబడే విధంగా చేసే తోడ్పాటులోనూ జేసిఐ సంస్థ ఎప్పుడూ ముందుం టుంది అని జేసిఐ శ్రీకాకుళం మెయిన్ వ్యవస్థాపక అధ్యక్షులు జామి భీమశంకర్ అన్నారు.. స్థానిక చైతన్య జూనియర్ కళా శాల ప్రాంగణంలో జేసిఐ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ భరత్ ఎన్ ఆచార్య గారి 37 వ జన్మదినం సందర్భంగా 37 మంది పేదవిద్యార్థులకు పుస్త కాలు, పెన్నులు ఇచ్చారు.. అంతేకాకుండా 37 మంది ఆటో డ్రైవర్లకు స్టీలు వాటర్ బాటిల్స్ ని ఇచ్చారు.మరీ ముఖ్యంగా భర్త చనిపోయిన ఇద్దరు మహిళల స్వయం ఉపాధి కోసం రెండు కుట్టు మెషీన్లు జేసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షురాలు జె ఎఫ్ డి తమ్మినేని ఉషారాణి అంద జేసారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జామి కృష్ణకాంత్, అడ్వై సర్ మణిశర్మ, వైస్ ప్రెసిడెంట్ గొండు సురేంద్రనాథ్, డైరెక్టర్ సనపల తేజస్వి, స్రవంతి మరియు సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల నియామకం పై సమీక్ష



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 3 :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పద్మనాభం మండల వైఎస్సార్సీపీ కార్యా లయంలో గ్రామస్థాయి కమిటీల నియామకం మరియు డిజిట లైజేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వ యకర్త మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) హాజరై కమిటీల ఏర్పాటు, డేటా నమోదు పను లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా సిరమ్మ మాట్లా డుతూ గ్రామ కమిటీలు పార్టీ బలోపే తానికి కీలకమని, ప్రతి కార్యకర్త వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పార్టీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. జగ నన్న ఆశయాలకు అను గుణంగా ప్రతిఒక్కరూ బాధ్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు.

## డిఎస్సీలో సీఆర్టీలకు ఉపాధ్యాయ పోస్టుల్లో మినహాయింపు ఇవ్వాలి




**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మనం న్యూస్:** డిఎస్సీలో సీఆర్టీలకు ఉపాధ్యాయ పోస్టుల్లో మినహా యింపు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అల్లూరి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ కాంట్రాక్ట్ టీచర్స్ యూనియన్ బాలకృష్ణ కోరారు. మంగళ గిరిలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలు, జి పి ఎస్ పాఠశాలల్లో పనిచేస్తున్న 1268 మంది ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్ళమన్నారు. రాబోయే డిఎస్సీ-2026లో వీరి పోస్టులను మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు మోహన్ రావు, మహేష్, హరి పాల్గొన్నారు.

# నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి (నక్కపల్లి) మనం బ్యూరో ఫిబ్రవరి 03:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, మంగళవారం నక్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు, సిబ్బంది పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న నక్కపల్లి మండలంలో భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.నక్కపల్లి మండలం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, ఇక్కడ పటిష్ట భద్రతా చర్యలు




చేపట్టాలని అధికారులను ఆదే శించారు. ముఖ్యంగా క్రైమ్-ప్రోన్ ప్రాంతాల్లో మరియు జాతీయ రహదారి వెంబడి సీసీటీవీ కెమెరాల సంఖ్యను పెంచాలని, ఉన్న కెమె రాలను ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తూ నిరంతర నిఘా ఉంచాలని సూచించారు.నేర పరిశోధనలో అధికారులు ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించాలని ఎస్పీ స్పష్టం చేశారు. తద్వారా కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కోర్టుల్లో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని ఆదేశించారు. నేషనల్ హైవేపై వాహనాలను అనవసరంగా నిలిపి వేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, విజిబుల్ పోలీసింగ్ ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ మరియు అమ్మకాలపై కనికరం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలి కలపై నిశిత నిఘా ఉంచాలని పేర్కొన్నారు.స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు నిరుపేదలతో మర్యాదగా ప్రవర్తించాలని చెప్పారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించి బాధి తులకు అండగా నిలవాలని, పోలీసు రిస్పాన్స్ టైమ్ మెరుగుపరచాలని సూచించారు.సీసీటీఎన్ఎస్ డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, డ్యూటీ రోస్టర్, బీట్ బుక్స్ నైట్ రౌండ్స్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని హెచ్చరించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో నక్కపల్లి ఎస్సైలు సన్నీ బాబు, మల్లేశ్వరరావు, షాహిబా అంజుమ్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రసాయనాలతో పవిత్ర తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది

## జనసేన పార్టీ శ్రీకాకుళం అధ్యక్షులు పిసిని చంద్రమోహన్



**శ్రీకాకుళం మనం న్యూస్ :** సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విషప్రచారం చేస్తోంది.లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వులేదని ఆ నివేదికలో సిట్ ఎక్కడా పేర్కొనలేదు.లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యేకాదని సిట్ తెల్చించింది,,అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు ?ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మా మీద ఉంది,వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యల వలనే దాడులకు కారణం అని జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు.'వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ అన్నారు, ప్రపంచం రాజకీయాల్లోనే నీతి, నిజాయితీ, నిబద్దత కలిగిన ఏకైక నాయకులు జనసేనపార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ , భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోశం నిరంతరం పనిచేస్తున్న అయనపై లేనిపోని అవాకులు, చవాకులు పేలుతూ దొంగ మాటలు, బొంకులు చెపుతున్న వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము నుండి తరిమి కొట్టే రోజులను తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని లడ్డు ప్రసాదములో జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదని,లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్, దొంగ ప్రచారం ప్రజలు నమ్మరని అన్నారు, మంగళవారం ఉదయం జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు,ఈ మీడియా సమావేశంలో జనసేనపార్టీ ఆమదాలవలస నియోజకవర్గం సమన్వయకర్త పేడాడ రాంమోహన్,జనసేన టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త కణితి కిరణ్ కుమార్, జనసేన నరసన్నపేట నియోజకవర్గం సమన్వయకర్త బలగ ప్రవీణ్ కుమార్, జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు పాత్రుని పాపారావు,జిల్లా ఉపాధ్యక్షులు భూపతి అర్జున్ కుమార్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి చిట్టి భాస్కర్, జనసేనపార్టీ జిల్లా నాయకులు ముంగి జగదీశ్, ఈ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ వైస్సార్సీపీ పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే వైసీపీ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. ఇదే ధోరణితో పోతే రానున్న ఎన్నికల్లో ఒక్క సిటుకే పరిమితం అయిపోతారని అన్నారు.

# 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలి

## సిఐటియు జిల్లా కోశాధికారి పోతురాజు




**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మనం న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్ వల్ల యజమానులకు కార్మికులు బానిసలుగా మార్చే కుట్ర అని అనేక పోరాటాలు చేసి సాధించు కొన్న ఎనిమిది గంటల పని దినాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 12 గంటల వరకు పెంచడం ఎంతవరకు సమంజసమని కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేతనాలు పెంచకుండా కార్మికుల శ్రమ దోపిడీ చేస్తున్నారని పెట్టుబడి వర్గానికి కొమ్ము కాస్తున్నారని కార్మికుడికి కష్టం వచ్చినప్పుడు అడిగే హక్కు లేకుండా ఈ లేబర్ కోడ్స్ వల్ల ఏర్పడు ఉందని సిఐటియు జిల్లా కోశాధికారి ఎస్ బి పోతురాజు అన్నారు. మంగళవారం కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి వినతి పత్రాన్ని అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి కార్మిక ఐక్యతను విచ్చిన్నం చేస్తుందనీ ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే కార్మికులు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేసి పెరిగిన ధరలకనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలనీ, కార్మిక చట్టాలు ప్రతిష్ట చేయాలని 12 న జరిగే సమ్మె జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకుడు తామర్ల సూర్యనారాయణ, పాంగి సత్యనారాయణ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులు అంబటి రాంబాబు విడుదల రజిని, జోగి రమేష్ ఇళ్ల పై దాడులు చేసిన వారిని

## వెంటనే శిక్షించాలి: తిలక్

**టెక్కలిలో భారీ బైక్ ర్యాలీ**
**రెడ్ బుక్కు రాజ్యాంగం వద్దు అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు అంటూ నినాదాలు**
**టెక్కలి పోలీస్ స్టేషన్ ఎదుట తిలక్ వైసీపీ నేతల బయటయింపు**



**మనం న్యూస్ టెక్కలి :** వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడుదల రజిని, జోగి రమేష్‌ల ఇళ్ల పై దాడులకు పాల్పడిన తెలుగుదేశం, కూటమి నాయకుల పై చర్యలు తీసుకొని శిక్షించాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జి పేరాడ తిలక్ డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని తప్పుడు ప్రసారాలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ కూటమి నేతలు చేస్తున్న నీచమైన విషప్రచారంపై ప్రశ్నిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్యని వీరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డుపై తప్పుడు ప్రచారాలకు ప్రోత్సహిస్తూ, పాల్పడుతున్న చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టెక్కలి అంబేద్కర్ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టి టెక్కలి పోలీస్ స్టేషన్ వద్ద బైటాయించి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పైన.. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపైన ..తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇన్చార్జి తిలక్ తో పాటు జడ్పిటిసి సభ్యులు దువ్వాడ వాణి, దుబ్బ వెంకటరావు, పాలవసంత్ రెడ్డి, ఎంపీపీలు అట్ల సరోజినమ్మ, నడుపూరు శ్రీరామమూర్తి, రోనంకి ఉమా మల్లయ్య, రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు ఎర్ర చక్రవర్తి, గురునాథ్ యాదవ్, కోత సతీష్, నూక సత్యరాజ్, స్థానిక నేతలు తమన్న కిరణ్, సత్తారు సత్యం, మండల పార్టీ అధ్యక్షులు హనుమంతు వెంకటేశ్వరరావు, సంపతరావు హేమసుందర్ రాజు, తమిరి ఫల్గుణరావు, బుడ్డ మోహన్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శిక్షణా తరగతులకు హాజరైన టీడీపీ శ్రేణులు



**అచ్యుతాపురం మనం ప్రతినిధి ఫిబ్రవరి 2:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళగిరిలో జరుగుతున్న శిక్షణా తరగతులకు అచ్యుతాపురం తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. నారా లోకేష్ ఆదేశాలతో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి పర్యవేక్షణలో ఈ శిక్షణా తరగతులు జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ బలోపేతం మరియు రానున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామాల అభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం లాంటి అంశాలపై కూడా శిక్షణలు ఇచ్చారు. తరగతులకు హాజరైన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పీలా తులసీ రామ్, మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, నియోజకవర్గ ఐటీడీపీ ఇన్చార్జి పతివాడ చిన్నయ్య నాయుడు ఉన్నారు.

# దివిస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** చిప్పాడ దివిస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో మండలంలోని టి.నగర పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బాలల ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ శోభారాణి పాఠశాలలకు చెందిన 40 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని పరిశుభ్రమైన వాతావరణంలో ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి అవసరమైన మందులను మరియు ప్రథమ చికిత్స వస్తు సామాగ్రి దివిస్ వారిచే ఉచితంగా అందజేయడం జరిగింది. సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి, ఎంపీటీసీ పల్ల నీలిమ, సిఎస్ఆర్ ఇన్చార్జి ఏ. శ్రీనివాస్, శేఖర్ బాబు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో పాలిటెక్నిక్ విద్యార్థినుల సత్తా



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** తిరుపతిలోని ఎస్వి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ముగిసిన రాష్ట్ర స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో భీమిలి పాలిటెక్నిక్ విద్యార్థినులు సత్తా చాటారు. చెస్‌లో జాహ్నవి ప్రథమ స్థానం, షటిల్ బాడ్మింటన్ సింగిల్స్ విభాగం లో దేదీప్య ద్వితీయ స్థానం సాధించారు. సివిల్ అధ్యాపకులు రాకేష్ దీపక్ మెన్స్ సింగిల్స్ షటిల్ బాడ్మింటన్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. మురళీ కృష్ణ, వివిధ విభాగధిపతులు, ఇంచార్జి పీడీ శ్రీవిద్య విజేతలకు అభినందనలు తెలిపారు. వీరంతా మార్చి నెలలో కేరళ రాష్ట్రంలో జరగనున్న సౌత్ జోన్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



**మనం న్యూస్ పాతపట్నం:** ఎల్.యన్.పేట మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన రావడ పుష్పలతకి 56,309/- రూపాయలు, మెలియపుట్టి మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన ఉంగ గోపాలరావు కి 78,967/- రూపాయిలు చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు పాతపట్నం నియోజకవర్గం ఎల్.యన్.పేట,మెలియపుట్టి మండలాల్లో పలువురు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయుకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు 1,35,276 /- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంర్ఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణ పై కలెక్టర్‌కు ఫిర్యాదు




**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 3 :** గ్రామ కంఠం, ప్రభుత్వ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను, ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపించాలని విశాఖ జిల్లా ఆనందపురం మండలం రామవరం పంచాయతీ జిఎస్ అగ్రహారం గ్రామానికి చెందిన అమరపల్లి నరేష్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం, రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగసాని అగ్రహారం గ్రామంలో గ్రామ కంఠం, ప్రభుత్వ భూములను కాపాడాలనే ప్రజా ప్రయోజన ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ హరింద్రీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశానని బాధితుడు నరేష్ తెలిపారు. రామవరం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 1, 130,ల లో కొంతకాలంగా కొందరు వ్యక్తులు అక్రమంగా నివాస గృహ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ అక్రమ నిర్మాణాల విషయమై గతంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, వీఆర్వో, తహసిల్దార్ లకు పలుమార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యమన్నారు. ఫిర్యాదు చేసినప్పుడు కొంతవరకు చర్యలు తీసుకొని నిర్మాణాలను తాత్కాలికంగా నిలిపివేసి మమ అనిపించారని ఆరోపించారు. మరల అదే ప్రభుత్వ భూమిలో అక్రమ ఇళ్ల నిర్మాణాలకు క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్డీవో దృష్టికి సంబంధిత విషయాన్ని తీసుకువెళ్లినప్పటికీ క్షేత్రస్థాయి వీఆర్వో గతంలో ఇచ్చిన వివరణ ఇవ్వడం గమనార్హం అన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి వైకాపా హయాంలో, ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణాలు కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. దీంతో పాటు క్షేత్రస్థాయి విచారణ జరిపించి అక్రమంగా మంజూరైన ఇంటి పన్నులు, విద్యుత్ కనెక్షన్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# రోగులకు ఉచిత వైద్య సేవలు



**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 3 :** ఆనందపురం మండలం మిందివానిపాలెం సమీపం లోగల విశ్వనాథ్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ముచ్చెర్ల గ్రామంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు గ్రామస్థులకు వైద్య ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ రామోహన్ రావు (జనరల్ సర్జన్) మరియు అతని బృందం వైద్య శిబిరంలో పాల్గొన్నారు, రోగులకు ఉచితంగా సేవలు అందించారు మరియు ఉచితంగా మందులు ఇచ్చారు. కళాశాల ప్రధానాచార్యులు పి.ఉమాదేవి, ఎన్ఎస్ఎస్ అధికారిణి ఎ.సౌధామిని, పి. భవ్య కార్యక్రమాలకు సారథ్యం వహించారు.

# ఈనెల 9న పౌరాణిక నాటక పోటీలు

**ఆనందపురం. మనం న్యూస్. ఫిబ్రవరి 3 :** ఉత్తరాంధ్ర కళాకారుల సంక్షేమ సేవా సమాఖ్య, విశాఖ ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన బి.వి.ఎ.నాయుడు జ్ఞాపకార్థం వివిధ పౌరాణిక నాటక పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు వంకాయల మారుతీ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మద్రిపాలెంలోని లీడర్ దినపత్రిక సంపాదకులు, రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణమూర్తి చేతుల మీదుగా నాటక పోటీలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. అసోసియేషన్ నేతృత్వంలో 22వ నెలవారి కార్యక్రమంలో భాగంగా బి.వి.ఎ.నాయుడు జ్ఞాపకార్థం ఈ నాటక పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఫిబ్రవరి 9వ తేదీ సోమవారం ఉదయం మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో వివిధ పౌరాణిక నాటక పోటీలు జరగనున్నాయని తెలిపారు. అదేరోజు సాయంత్రం భక్త చింతామణి సాంఘీక పద్య నాటక ప్రదర్శనతో పాటు బహుమతి




ప్రధానోత్సవం వుంటుందని తెలియజేశారు. నాటక పోటీల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కురిటి సత్యం నాయుడు, కందుల నున్నేశ్వరరావు, ఉప్పాడ అప్పారావు, బగాది విజయసారథి, బి.ఆనంద్, పట్నాయక్, ఎం.వి.రమణ, శివప్రసాద్, బంక అప్పారావు, టి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


# గుడిసె పర్యాటకం పేరుతో వసూళ్ల గారడి

## రోడ్లు గోతులు... ప్రాణాల మీద ఆట... అధికారుల మౌనం ఎందుకు?





**మారేడుమిల్లి మనం న్యూస్ :** గుడిసె పర్యాటకం పేరిట సీ.బీ.ఈ.టీ ను తెరపైకి తీసుకొచ్చి, "గిరిజన యువతకు ఉపాధి కల్పిస్తున్నాం" అంటూ అటవీ శాఖ కోట్లకు మార్గం వేసుకుంటోందన్న అనుమానాలు రోజు రోజుకూ బలపడుతున్నాయి. వాహనా లపై భారీ మొత్తాల్లో చలాన్లు విధిస్తూ లక్షల రూపాయలు వసూలు చేస్తున్నా, ఆ సొమ్ము మాత్రం గుడిసె పరిసర గ్రామాల కనీస అవసరాలకైనా వినియోగించడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.స్థానికులు రహదారి అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే, "ఇక్కడ పనిచేస్తున్న యువతకే సరిపోవడం లేదు" అంటూ అధికారులు తప్పించుకునే సమాధానాలతో కాలం గడుపుతున్నారని ప్రజలు మండిపడుతున్నారు.. వసూళ్లు మాత్రం నిరాటంకంగా వసూలు చేస్తూ అభివృద్ధి మాత్రం శూన్యం గా ఉందని పలువురు చుట్టుపక్కల ప్రజలు పర్యాటకులు బాహటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు. గుడిసె గ్రాస్ ల్యాండ్ కు ప్రయాణించాలంటే మారేడుమిల్లి నుండి సుమారుగా 45 కిలోమీటర్లు ఉంటుంది. అలాంటి ఈ మార్గంలో సుమారుగా 15 నుండి 18 కిలోమీటర్ల మేర మృత్యు మార్గంలో ప్రయాణించినట్లు ప్రయాణించాల్సిందేనని పర్యాటకులు వాపోతున్నారు. చెలక వీధి గ్రామం నుంచి గుడిసె పర్యాటక ప్రాంతానికి చేరాలంటే పది హేను కిలోమీటర్ల మేర రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది.. ఎత్తయిన కొండలు,లోతైన లోయలు, పెద్ద పెద్ద గోతులు, కంకర రాళ్లతో నిండిన ఈ మార్గం ఇప్పుడు ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న సామెతకు నిలువెత్తు నిదర్శనంగా మారింది. క్షణం నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోయే పరిస్థితి నెలకొంది. సంభంధిత శాఖ పర్యాటకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్న విమర్శలు లేకపోలేదు. ఈ రహదారిని అవకాశంగా మార్చుకుని కొందరు బొలెరో వాహనదారులు నాన్-ట్రాన్స్పోర్ట్ వాహనాల్లోనే పర్యాటకులను కొండపైకి తరలిస్తూ అధిక మొత్తాల్లో సొమ్ములు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నాన్-ట్రాన్స్పోర్ట్ వాహనాల్లో ప్రమాదం జరిగితే ఇన్సూరెన్స్ సౌకర్యాలు కూడా ఉండవన్న విషయం తెలిసినా, పర్యాటకుల ప్రాణాలను లెక్కచేయకుండా తరలింపులు సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత శాఖలు కళ్ళు మూసుకుని ఉండటంపై పలు అనుమానాలు తావిస్తున్నాయి.. ఎవరికో మేలు జరుగుతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి .లక్షల రూపాయలు వసూళ్ళు జరుగుతున్నా రహదారికి నిర్మాణానికి సంబంధిత శాఖ ఆదాయం కేటాయించక పోవడంపై స్థానిక



ప్రజానీకం నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రోజూ వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, కనీసం నెలలో ఒక్కరోజు కూడా రహదారి అభివృద్ధికి చర్యలు కనిపించకపోవడం గమనార్హం. పర్యాటకులు ఈ రోడ్డు మార్గంలో గుడిస పర్యాటకానికి వెళ్లేటప్పుడు భయభ్రాంతులకు గురవుతూ స్థానిక డ్రైవర్లపై ప్రాణాలు ఫణం గా పెట్టి గుడిసె కొండ ఎక్కాల్సిన పరిస్థితి నెలకొందని పర్యాటకులు ఆవేదన చెందుతున్నారు. ఇదే పరిస్థితిపై స్థానిక బొలెరో యజమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గత ప్రమాదాలు దాచి నిజాలు బయటికి రాకుండా చేశారు అనే ఆరోపణలు లేకపోలేదు. నిర్లక్ష్య ధోరణి కారణంగా గతంలో గుడిసె రహదారుల్లో ఘోర ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, వాటిని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరిగాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పర్యాటకం పేరుతో వసూలవుతున్న డబ్బులు అసలు ఎక్కడికి వెళు న్నాయన్న ప్రశ్నకు ఇప్పటికీ సమాధానం లేదని స్థానిక ప్రజలు తలలు పట్టు కుంటున్నారు. గుడిసె పర్యాటకం పేరుతో జరుగుతున్న దోపిడి పై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదులు చేసిన దాఖలలాలు లేకపోలేదు.గుడిసె అభివృద్ధి పేరుతో ఎక్కనామాలు పెట్టి భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎస్టీ కమిషన్‌కు చుట్టుప్రక్కల గ్రామస్తులు ఫిర్యాదు చేశారు.గతంలో ఇదే గుడిసె పర్యాటకం పై వసూలు చేసిన నగదు పక్కదారి పట్టిందని ఆరోపణలు గట్టిగానే వినిపించాయి.ఈ విషయాన్ని సంబంధిత శాఖ గుట్టు చప్పుడు కాకుండా నీరుగార్చి చర్యలు తీసుకోవడంలో విఫలమైందని స్థానికులు ఆ శాఖ ప్రవర్తిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వసూళ్లపై విచారణ చేపట్టి, రహదారి అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యాటకులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే గుడిసె పర్యాటకం అభివృద్ధి కాదు.ప్రాణనష్ట పర్యాటకంగా మారే ప్రమాదం తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. మిగతా కథనం రేపటి పేజీలో పాఠకుల కొరకు క్లుప్తంగా విశ్లేషించడం జరుగుతుంది..

# మంచు కొండలా కరుగుతున్న 'గుండాల' ఇసుక గుట్టలు...

మొదటిపేజీ తరువాయి

మెదపలేని పరిస్థితి.మాఫియా ఆగడాలకు భయపడి గ్రామీణులు మౌనంగా ఉండిపోతున్నారు. ప్రభుత్వం విచారణకు కమిటీ వేయగలరా? ఒక్కసారి నిజమైన ఎంక్వయిరీ చేస్తే... మాఫియా బండారం బయటపడుతుంది. లబ్ధిదారి ఇంటి వద్ద నిజంగా ఇసుక ఉందా?ఇంటి నిర్మాణం జరుగుతోందా? లేదా పేరుకే లబ్ధిదారులా? ఈ అంశాలపై ఒక్కసారి సమగ్ర విచారణ జరిపితే ఇసుక మాఫియా, వారికి సహ కరిస్తున్న వ్యవస్థలు అన్నీ బహిర్గతం అవుతా యన్నది స్థానికుల అభిప్రాయం. బీజేపీ ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు పాయం వెంకయ్య డిమాండ్ ఈ అంశంపై బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు పాయం వెంకయ్య స్పందిస్తూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక పాలసీ అభినందనీయం. కానీ గుండాల ప్రాంతంలో ఆ ఇసుక పేదలకు కాకుండా బడా బాబుల చేతుల్లోకి వెళ్తోంది అనేది ఆరోపణ కాదు నిజమని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు నిజా నిజాలు ప్రభుత్వ యంత్రాంగమే తేల్చాలి లబ్ధిదారుల ఇంట్లో ఆ ఇసుక ఉందా వినియోగం అయ్యిందా లేదా పక్కదారి పట్టిందా అని నిజ నిర్ధారణ కమిటీ వేయాలని కోరుతున్నాను ప్రభుత్వానికి నా విన్నపం ఇదే కోటమే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మంచి జరుగుతుంది ఆ ఉద్దేశంతోటే ఈ కుటమి ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తుంది. దీంట్లో ఎవరైనా ప్రభుత్వాన్ని అబసపాలు చేయాలని చూస్తే చూస్తూ ఊరుకోం అంటూ ఘాటుగా స్పందిస్తూ వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకే ఇసుక పంపిణీ జరగాలి. రాత్రిపూట ఏ వాహనం కనిపించినా సీజ్ చేయాలి.ప్రత్యేక చెక్ పోస్టులు, జీపీఎస్ ట్రాకింగ్ అమలు చేయాలి.ఇసుక తరలిస్తున్న కాంట్రాక్ట్ కంపెనీపై కఠిన నిఘా అవసరం. "అని డిమాండ్ చేశారు.చప్రభుత్వం స్పందిస్తుందా?పేదల ఇసుక నిజంగా పేదలకే చేరుతుందా?పేదల ఇళ్ల కలను కాపాడే బాధ్యత ఇప్పుడు ప్రభుత్వంపై ఉంది.ఇసుక మాఫియాను అరికట్టి ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందా? లేదా...మంచు కొండలా గుండాల ఇసుక గుట్టలూ పేదల ఆశలూ కరిగిపోతాయా? అనేది వేచి చూడాలి.

# విధి నిర్వహణలో సమయపాలన పాటించండి

## సచివాలయం సిబ్బందికి ఎంపీడీవో సూచన



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మనం న్యూస్:** రోజువారి విధి నిర్వహణలో భాగంగా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై బాధ్యత యుతంగా పనిచేయాలని సచివాలయం సిబ్బందికి స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ప్రేమ సాగర్ సూచించారు. ఇక్కడి పోతంగి పంచాయితీ గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది చేపడుతున్న విధులపై తెలుసుకునేందుకు వీలుగా మంగళవారం సచివా లయాన్ని సందర్శించి సమీక్షిం చారు. ఉద్యోగుల హాజరు రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. పంచాయితీ ప్రజలకు అందించే సేవల్లో ఎటువంటి నిర్లక్ష్య ధోరణి అవలంభించకుండా బాధ్యత యుతంగా సమయపాలన పాటిస్తూ విధులకు హాజరై గిరిజనులకు అవసరమైన సేవలు అందించాలన్నారు. అలాగే ఎవరైనా అవసర పనులకు వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చినప్పుడు సెలవు చీటీలను సమర్పించి వెళ్లాలని చెప్పారు. అలాగే హాజరైన ప్రతి ఒక్క ఉద్యోగులు ముందస్తుగా హాజరు రికార్డులపై సంతకాలను పెట్టాలని ఎంపీడీవో సచివాలయ సిబ్బందికి సూచన ప్రాయంగా ఆదేశించారు.

# 23 మంది విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మనం న్యూస్:** మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలోని దృష్టి లోపం ఉన్న 23 మంది విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశామని స్థానిక విద్యాధికారి పి రాంబాబు తెలిపారు. జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉచిత నేత్ర వైద్య పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. అయితే దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 94,689 మందిని కంటి అద్దాలు ఉచితంగా మంజూరు చేసిందని చెప్పారు. ఇందులో భాగంగా స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు స్థానిక పోతంగి పంచాయతీ సర్పంచ్ వెంకటరావు కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అంబికా రమణి, పాఠశాల ప్రధానోపధ్యాయురాలు సునీత, ఆప్తమిక్ అధికారి పివి కె అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 8 న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం



భీమునిపట్నం, మనం ప్రతినిధి: ఈ నెల 8 వ తేదీ ఆదివారం స్థానిక చిన్న బజార్ డచ్ వీధిలో కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వ రక్తదాన శిభిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం తెలియచేసారు. ఈ వైద్య శిభిరం విశాఖ బ్లడ్ సెంటర్ వారి సౌజన్యంతో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు నిర్వహించ బడుతుందని రక్తదాతలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తం నిల్వలు తగినంతగా లేని కారణంగా ఎంతోమంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, ఒక దాత ఇచ్చిన రక్తంతో ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చని అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న రక్త దానం చేసిన ప్రతీ ఒక్కరికి ఫౌండేషన్ తరపున ప్రోత్సాహకంగా రూ. 2 లక్షల భీమా సదుపాయం ఉచితంగా అందచేయడం జరుగుతుందని అన్నారు.

# ఐసీడీఎస్ నిధుల కోతలకు వ్యతిరేకంగా భీమిలిలో అంగన్వాడీల ఆందోళన



భీమునిపట్నం, మనం ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వం ఐసీడీఎస్ వ్యవస్థను బలహీనపరుస్తూ బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించడాన్ని నిరసిస్తూ భీమిలిలో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆందోళనకు దిగారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ఎదుట ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సి ఐ టి యు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, బడ్జెట్ ప్రతులను దగ్ధం చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ 2026--27 కేంద్ర బడ్జెట్‌లో అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు, ఇతర స్కీమ్ వర్కర్ల హక్కులపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం అన్యాయమని విమర్శించారు. అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేసి, వేతనాలను పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనాలు ఇస్తున్నామని చెప్పే ప్రభుత్వం అంగన్వాడీల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చూపడం ఎందుకని ప్రశ్నించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కె.ఎం.కుమార మంగళం మాట్లాడుతూ ఐసీడీఎస్‌కు తగిన నిధులు పెంచాలని, గ్రాట్యుటీ సదుపాయం అమలు చేయాలని, లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ ఆందోళనలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ కార్యదర్శి ఎస్ శ్రీదేవి, అధ్యక్షురాలు కె. పద్మావతి, సెక్టార్ లీడర్లు శాంతి, కోమలి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తమ డిమాండ్లకు సంబంధించిన వినతి పత్రాన్ని యూనియన్ నాయకులు యు డి సి కౌసల్యకు అందజేశారు.

## వేసవి నీటి సమస్యలపై ముందస్తు చర్యలు - ఎం.పి.పి వాసు రాజు



**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** వేసవి కాలంలో త్రాగునీటి కొరత లేకుండా ప్రజలకు నిరంతర సరఫరా అందించేందుకు భీమిలి మండలంలో దెబ్బతిన్న బోరుబావులు, త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం ప్రత్యేక సాంకేతిక మొబైల్ వాహనాన్ని ఎం.పి.పి వాసు రాజు ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పచ్చ జెండా ఊపి సేవలను ప్రారంభించారు. ఈ క్రాస్ ప్రోగ్రామ్ కింద సాంకేతిక నిపుణులతో కూడిన బృందం 45 రోజులపాటు మండలంలోని 16 గ్రామ పంచాయతీ లలో పర్యటించి బోరుబావులు, కొళాయిలు, మోటార్లు, పైప్‌లైన్లలో తలెత్తే లోపాలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టనుంది. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లయితే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ ఎంపిడిఓ రమేష్ నాయుడు తెలిపారు. త్రాగునీటి సమస్యలపై గ్రామస్థులు గ్రామీణ రక్షిత త్రాగునీటి పథకం ఇంజనీరింగ్ అధికారులకు, మండల పరిషత్ కార్యాలయానికి లేదా పి.ఆర్ వన్ యాప్, జల్ జీవన్ మిషన్ యాప్ ద్వారా సమాచారం అందజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె.వి.నర సింహరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి.నర సింహరావు, జేఈ దుర్గా భవాని, బోరు మెకానిక్ పద్మనాభం, మూర్తి, నాయుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గురు రవిదాస్ జయంతి వారోత్సవాలు



**చోడవరం : మనం ప్రతినిధి** ఫిబ్రవరి 03, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గొటివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో చోడవరం దళితవాడలో మంగళవారం సంత్ గురు రవి దాస్ జయంతి వేడుకలు నిర్వహించారు. గురు రవి దాస్ చిత్రపటానికి, అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలు కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సామ్రాట్ కుమార్ మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితన నిర్మూలన కోసం, దళితుల యొక్క హక్కులు కోసం ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలకు గుర్తుగా కేంద్ర పార్టీ పిలుపు మేరకు సంత్ రవి దాస్ జయంతి వారోత్సవాలు అనకాపల్లి జిల్లాలో అన్ని నియోజకవర్గాలులో జరుపుకుంటున్నామని తెలియజేశారు. గొప్ప కార్యక్రమం రూపొందించి నందుకు ప్రధాని నరేంద్ర మోడి కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎలకా మల్లిబాబు, చోడవరం బీజేపీ అధ్యక్షులు పాకలపాటి వెంకట పతి రాజు, ఎమ్మార్పీ జిల్లా అధ్యక్షులు ఎలుసూరి ఘాటీలు, మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కండెల్లి వెంకట్రావు, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాస్, బీజేపీ నాయకులు భూపతి జనార్దన్, చెవ్వేటి వెంకటరావు, వెంకటరమణ, రాము దళిత సోదర, సోదరీమణులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ..

## సాగునీటి కాలువల మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన

## చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు



**చోడవరం మనం ప్రతినిధి :** ఫిబ్రవరి 03, రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎం ఎస్ రాజు అన్నారు మండలంలోని జుత్తాడ గ్రామం సమీపంలో సూది కనుము వద్ద గోవాడ గ్రామానికి శారదా నది నుండి ప్రవహించే సాగునీటి కాలువ మరమ్మత్తు పనులకు ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు కూటమి పాలనలో సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, సుదీర్ఘ కాలం నుండి శారద నది నీరు అందక పడుతున్న ఇబ్బందులను దృష్టి లో వుంచుకొని, రూ. 4.50 లక్షలతో కాలువ లో పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడతామన్నారు. సూదకనుము వద్ద శారద నది గట్టు నిర్మాణానికి అధికారులను ప్రతిపాదన తయారు చేయమని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోవాడ మాజీ సర్పంచ్ ఏడువాక లక్ష్మణ్ కుమార్, అర్జునరావు, సకురు కోటేశ్వరరావు, వేపాడ అచ్చుబాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు .

## 23 నుండి ఎల్లమ్మ తల్లి జాతర

**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** ఈ నెల 23 నుండి స్థానిక రెల్లి వీధిలో గల శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ వెరుపండా శేఖర్ తెలియచేసారు. 23 వ తేదీ సోమవారం తోలేళ్ళ ఉత్సవం సందర్భంగా నేల వేషములు, సాముగారిడి, తప్పేటగుళ్లు, చిడతలు చెక్క భజన లు, మిరుమిట్లు గొలిపే బాణాసంచా కాల్పులతో అమ్మవారిని తోడ్కొని వస్తారని, 24 మంగళవారం అనువు ఉత్సవం సందర్భంగా అమ్మవారి దర్శనాలు ఉంటాయని, 25 వ తేదీ బుధవారం కుంకుమ పూజలు నిర్వహిస్తారని తెలిపారు. కావున భక్తులు అమ్మవారి ఉత్సవం లో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించవలసినదిగా కోరారు. మొక్కు బడులు ఉన్నవారు 7702322835 నంబర్ కు సంప్రదించాలని కోరారు.

## పీఏసీఎస్ ద్వారా రైతులకు రుణాల మంజూరు



**చింతపల్లి,మనం ప్రతినిధి ఫిబ్రవరి 3:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి మండలంలో అర్హులైన రైతులకు పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ కో-ఆపరేటివ్ సొసైటీ) ద్వారా అవసరమైన రైతులకు రుణాలు మంజూరు చేస్తున్నట్లు స్థానిక పీఏసీఎస్ చైర్పర్సన్ గెమ్మెలి అబ్బాయి నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పనుల కోసం పెట్టుబడులు అందించేందుకు కో-ఆపరేటివ్ బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తోందని పేర్కొన్నారు. రైతులు ఈ రుణాలను సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.చింతపల్లి మండలంలోని ముగ్గురు రైతులకు మొత్తం రూ.2 లక్షల 50 వేల రుణాలను అందించినట్లు తెలిపారు. అర్హత కలిగిన రైతులు ముందుకు వస్తే మరింతమందికి రుణ సదుపాయం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, పీఏసీఎస్ సీఈవో కె. రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ గ్రామ కమిటీల నియామకంపై సిరమ్మ సమీక్ష



**పద్మనాభం, మనం ప్రతినిధి:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం పద్మనాభం మండల వైఎస్సార్సీపీ కార్యాలయంలో గ్రామస్థాయి కమిటీల నియామకం మరియు డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, 'చిన్న శ్రీను సోల్జర్స్' అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) హాజరై కమిటీల ఏర్పాటు, డేటా నమోదు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ గ్రామ కమిటీలు పార్టీ బలోపేతానికి కీలకమని, ప్రతి కార్యకర్త వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పార్టీ వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. జగనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ కంటుభుక్త రాంబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, 'చిన్న శ్రీను సోల్జర్స్' సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ వర్కర్లు హెల్పర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా



**గొలుగొండ ఫిబ్రవరి 3మనం న్యూస్:**గొలుగొండ మండంలో అంగన్వాడి వర్కర్లు హెల్పర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. 2026-27 ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో అంగన్వాడీ వర్కర్లకు సహాయకుల కు స్కీమ్ వర్కర్ల హక్కులపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం అన్యాయమని విమర్శించారు. అంగన్వాడీలకు కనీస వేతనా లు పెంచాలని గ్రాట్యూటీ సదుపాయం అమలు చేయాలని లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజలకు సేవకులు

## ప్రజల సొమ్ముతో గిఫ్ట్ కూపన్లా! జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్






**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3** ప్రజాస్వామ్యంలో పాలకులు ప్రజల సేవకులు అని ప్రజల సొమ్ముతో బిట్టుకోపంలో ఎలా ఇస్తున్నారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాధనం దుర్వినియోగించే హక్కు లేదని భావిస్తూ 2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్ కి జివిఎంసి ఇచ్చే గిఫ్ట్ కూపన్లు ని వ్యక్తిగతంగా తిరస్కరిస్తున్నానన్నారు.ఈ 25వేలు విలువైన ఈ కూపన్లు కి సొమ్ములు వినియోగించే బదులు విశాఖ లో పర్యవరణ పరిరక్షణ చర్యలకు వినియోగించి ఉంటే బాగుండేదనీ,ఇదే సమయంలో బడ్జెట్ సమయంలో కార్పొరేటర్లు కు ఈ బహుమతులు ఇచ్చే సంస్కృతి విడిచి పెట్టాలని కోరుతున్నాననీ,ప్రజాస్వామ్యయుతంగా ప్రజలతో ఎన్నికోబడి వారి సమస్యలను కౌన్సిల్ లో లెవనెత్తి ప్రజలకు మేలు చేసే సేవకుడు గానే ఉన్నానన్నారు.వార్డు సమస్యలకు నిధులు లేని పరిస్థితులో జివిఎంసి పాలకవర్గం ఉన్న సమయంలో కార్పొరేటర్లు విలాసానికి, వినోదానికి,దృష్టి పెట్టడం తగదనీ,అందుకే ఈ కూపన్ల ను వెనక్కి ఇస్తూ అన్ని డివిజన్ల కూపన్ల కు వెచ్చించిన సొమ్ములు వార్డ్ సమస్యల పరిష్కారానికి ఈ నిధులు వాడాలని కోరుతున్నాననీ,ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్న పన్నులతో విహార యాత్రలు చేస్తుండడం జీవీఎంసీ అధికార యంత్రాంగం కూడా వారికి గిఫ్ట్ కూపన్లు అందిస్తుండడం బాధాకరమన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు సేవకులుగా ఉండాల్సిన కార్పొరేటర్లు విలాసాలు.విహార యాత్రలతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చెయ్యడం సమంజసం కాదనీ,గిఫ్ కూపన్లు అందజేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని ఖునీ చెయ్యడమేనని,ఇటువంటి విషయాల్లో ఆలోచించే బదులు ప్రజలకు ఉపయోగపడే పని చేసినట్టు అయితే ఎన్నుకున్న ప్రజలకు నమ్మకం ఉంచిన జీవీఎంసీకి బాధ్యత నెరిగిన వారిగా ఉండేవాళ్ళమన్నారు.గిఫ్ట్ కూపన్లు అందజేసే బదులు నగర పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తే బావుంటుందనీ,గిఫ్ కూపన్ ను జీవీఎంసీ అదనపు కమీషనర్ ఫైనాన్స్ ఎస్.ఎస్.వర్మ కు అందజేసిన పీతల మూర్తి అందజేశారు.

# 6న భీమిలి ఎంపీడీఓ కార్యాలయం వద్ద భారీ ధర్నా

**భీమునిపట్నం, మనం ప్రతినిధి:** వేసవి కాలంలో త్రాగునీటి కొరత లేకుండా ప్రజలకు నిరంతర సరఫరా అందించేందుకు భీమిలి మండలంలో దెబ్బతిన్న బోరు బావులు, త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం ప్రత్యేక సాంకేతిక మొబైల్ వాహనాన్ని ఎం.పి.పి వాసు రాజు ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పచ్చ జెండా ఊపి సేవలను ప్రారంభించారు. ఈ క్రాస్ ప్రోగ్రామ్ కింద సాంకేతిక నిపుణులతో కూడిన బృందం 45 రోజుల పాటు మండలం లోని 16 గ్రామ పంచా యతీలలో పర్యటించి బోరు బావులు, కొళాయిలు, మోటా ర్లు, పైప్‌లైన్లలో తలెత్తే లోపాలను గుర్తించి తక్షణమే మరమ్మత్తులు చేపట్టనుంది. ఎక్కడైనా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లయితే వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని డిప్యూటీ ఎంపిడిఓ రమేష్ నాయుడు తెలిపారు. త్రాగునీటి సమస్య లపై గ్రామస్థులు గ్రామీణ రక్షిత త్రాగునీటి పథకం ఇంజనీరింగ్ అధికారులకు, మండల పరిషత్ కార్యాలయానికి లేదా పి.ఆర్ వన్ యాప్, జల్ జీవన్ మిషన్ యాప్ ద్వారా సమాచారం అందజేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో కె.వి.నర సింహారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.వి.నర సింహారావు, జేఈ దుర్గా భవాని, బోరు మెకానిక్ పద్మనాభం, మూర్తి, నాయుడు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టుఫాన్ క్రీడల్లో కెజిబివి విద్యార్థిని "కోనేపు" ఎంపిక

## అభినందించిన అధ్యాపక సిబ్బంది

**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 3, మనం న్యూస్:** అండర్ ప్రివిలేజ్డ్ బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో అవకాశాలు కల్పిస్తున్న కె.సి. మహీంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్, నాంది ఫౌండేషన్ సం యుక్తంగా నిర్వహిస్తున్న 'ప్రాజెక్ట్ నాన్హీకాలి 3.0' కార్యక్రమం ద్వారా మరో గిరిజన బాలిక జాతీయ స్థాయిలో విజయం సాధించింది.మండల కేంద్రంలోని డుంబ్రిగుడ కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొనేపు చిన్నారి, టుఫాన్ గేమ్స్ అథ్లెటిక్స్ ఈవెంట్స్‌లో అద్భుత ప్రదర్శన చేసింది. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి టుఫాన్ గేమ్స్‌లో ఎంపికైన ఆమె, జాతీయ స్థాయి టుఫాన్ గేమ్స్‌కు అర్హత సాధించింది. ఆ జాతీయ స్థాయి పోటీల్లో రెండవ స్థానం సాధించి విజేతగా నిలిచింది. ఒక మారు మూల గిరిజన గ్రామం నుంచి జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రెండో స్థానం సాధించడం ఆమెకు, పాఠశాలకు, స్థానికులకు గర్వకారణంగా మారింది. ఈ విజయంతో డుంబ్రిగుడ కేజీబీవీ పాఠశాల స్పెషల్ అది కారిని భవాని, పాఠశాల సిబ్బ ంది, గిరిజన సంఘాలు, కుటు ంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపికైన విద్యార్థిని చిన్నారిని అభినందించారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని కోరారు.ప్రాజెక్ట్ నాన్హీ కాలి ద్వారా దేశవ్యాప్తంగా లక్షలాది అండర్ ప్రివిలేజ్డ్ బాలికలకు విద్య, క్రీడల శిక్షణ అందిస్తున్న కె.సి. మహీంద్ర ఎడ్యుకేషన్ ట్రస్ట్ నాంది ఫౌం డేషన్ ఈ విజయాన్ని స్వాగతిస న్నాయి. టుఫాన్ గేమ్స్ ద్వారా బాలికలలో క్రీడా నైపు ణ్యాలు, ఆత్మవిశ్వాసం పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ విజయం గిరిజన ప్రాంతాల్లోని బాలికలకు ప్రేరణగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బీజేపీ లో అన్ని విభాగాల మోర్చాల బలోపేతానికి కృషి చేయాలి

## -- మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్

**చింతపల్లి మనం ప్రతినిధి ఫిబ్రవరి 3** : జి.మాడుగుల, చింతపల్లి, జి.కే.వీధి మండలాల్లో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర మంగళవారం విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ, పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గిరిజన ప్రాంత ప్రజలకు చేరవేయడంలో పార్టీ శ్రేణులు, మోర్చా అధ్యక్షులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సల్లా రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కుడుముల వెంకటరమణ, రీమల రాజేశ్వరి, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షులు రాస పాపిడి రాజు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కదుళ్ల శ్రీనివాస్, మైనారిటీ మోర్చా జిల్లా



ఉపాధ్యక్షులు గెమ్మెలి త్రినాథ్, జిల్లా ఐటీ కన్వీనర్ పండ ఈశ్వర్ రావు, యువ మోర్చా మండల అధ్యక్షులు దేపూరు సోమలింగం, జి.కే.వీధి మండల అధ్యక్షులు కాకురి శేఖర నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ ఉపాధి చూపే వరకు కొనసాగనున్న విద్యుత్ మీటర్ రీడర్ల సమ్మె

## స్మార్ట్ మీటర్ల రాకతో ఉపాధి కోల్పోతున్న మీటర్ రీడర్లు

**చోడవరం మనం ప్రతినిధి :** ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్.లోస్మార్ట్ మీటర్లు రాకతో తాము ఉపాధి కోల్పోయి, కుటుంబాలతో రోడ్డున పడే ప్రమాదం ఉందని, .... ప్రత్యామ్నాయ ఉపాధి చూపే వరకు నిరవధిక సమ్మె చేస్తామని మీటర్ రీడర్లు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. అప్పలకొండ మంగళవారం ఓ ప్రకటన లో తెలిపారు. విద్యుత్ శాఖ లో 20 ఏళ్లకు పైబడి పని చేస్తున్న మీటర్ రీడర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపకుండా స్మార్ట్ మీటర్ల నెపంతో తొలగించేందుకు ప్రయత్నించడం అన్యాయం అన్నారు. చోడవరం సబ్ డివిజన్ పరిధిలో చోడవరంలో ఆరుగురు, వెంకన్నపాలెం లో నలుగురు, కె.కోటపాడులో ఆరుగురు, దేవరపల్లిలో ఆరుగురు, మొత్తం 22 మంది మీటర్ రీడర్లు ఉన్నారని తెలిపారు. మీటర్ రీడర్ల ప్రత్యామ్నాయ ఉపాధి కోసం గడిచిన రెండు రోజులుగా సమ్మెబాట పట్టినట్లు తెలిపారు. ప్రతినెల ఒకటో తారీకు నుండి 9 వరకు మీటర్ రీడింగ్ లు తీసి బిల్లులు జారీ చేస్తుంటారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుతో ఉపాధి కోల్పోతామని, కుటుంబాలతో రోడ్డున పడే ప్రమాదం ఉందని గత కొన్ని నెలలుగా మీటర్ రీడర్లు ఆందోళన చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో సుమారు 20 లక్షల పైగా విద్యుత్ సర్వీసులు ఉండగా, ఒక్కో రీడర్ సగటున 3 వేల సర్వీసుల వరకు రీడింగులు తీసేవారు. ప్రస్తుతం అది 2,500 సర్వీసులకు కుదించారు. నగరాలు, పట్టణాల్లో ఒక్కో సర్వీస్ కు రూ. 3.62 పైసలు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో ఒక్కో సర్వీస్ కు రూ. 3.75 పైసలు చొప్పున కాంట్రాక్టర్లు చెల్లిస్తున్నారు. 2014 -19 మధ్య కాలంలో టిడిపి ప్రభుత్వం నగరాలు, పట్టణాల్లో రూ 3.82 పైసలు చెల్లించే వారని, వైసిపి పాలనలో రివర్స్ టెండర్ంగ్ విధానంతో పారితోషకం తగ్గిపోయిందని రీడర్లు ఆందోళన చెందుతున్నారు. గడిచిన 20 ఏళ్లుగా మీటర్ రీడర్లుగా జీవనోపాధి పొందుతున్న తమను విద్యుత్ శాఖలో విలీనం చేసి షిఫ్ట్ ఆపరేటర్లు, వాచ్మెన్లు, లైన్మెన్ హెల్పర్లుగా




నియమించాల్సిందిగా కోరుతున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు మీటర్ రీడింగ్ తీయబోమని స్పష్టం చేశారు. సకాలంలో మీటర్ రీడింగ్ తీయకపోతే,.... యూనిట్లు అధికమై విద్యుత్ బిల్లులు పెరిగే అవకాశం ఉందని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి విద్యుత్ మీటర్ రీడర్ల కు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని రీడర్ల సంఘం అనుబంధ ప్రజా సంఘాలు వారు విజ్ఞప్తి చేస్తున్నారు

# వైసిపి నాయకులు పై దాడులు ఆపకపోతే ప్రతి దాడులు చేస్తాం

## టెక్కలి వైయస్సార్ సిపి సమన్వయ కర్త పేరాడ తిలక్

**టెక్కలి జనవరి 03 మనం న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రపతి పాలన చేపట్టాలని టెక్కలి నియోజకవర్గం వైయస్సార్ సిపి సమన్వయకర్త పేరాడ తిలక్ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని కోరారు, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేష్, విడుదల రజని లపై ఇటీవల తెలుగుదేశం పార్టీకి చెందిన గుండాలు దాడి చేయడం సభ్య సమాజం సిగ్గుపడుతోందని అన్నారు, దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని శ్రీకాకుళం జిల్లా, టెక్కలి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం వైసిపి నాయకులతో కలిసి ఫిర్యాదు టెక్కలి ఎస్.ఐ రాముకు అందజేశారు. అనంతరం తిలక్ మీడియాతో మాట్లాడుతూ ఏపీలో గత 40 ఏళ్లుగా ఎన్నో ప్రభుత్వాలు పాలన అందించినప్పటికీ ఇప్పటి కూటమి ప్రభుత్వం లో జరుగుతున్న అరాచకాలు ఏనాడూ రాష్ట్ర ప్రజలు చవి చూడలేదని అన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ మద్దతు ఉందని నియ ంతలా చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్నాడని, ఉద్దేశపూర్వకంగానే వైఎస్ఆర్సిపి



నాయకులు, అభిమానులపై దాడులు చేస్తూ పోలీస్ కేసులు నమోదు చేస్తున్నారని అన్నారు, ప్రజలు కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చి రెండేళ్లు గడిచిపోయిందని వచ్చేది వైయస్సార్ పార్టీ అని మా పార్టీ అధికారంలోకి వస్తే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రం నుండి పారిపోవలసి వస్తుందని అన్నారు, బీహార్ రాష్ట్రంలో కూడా ఈరోజు శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ లో దోపిడీ ,దౌర్జన్యాలు, మానభంగాలు, ప్రశ్నించే వారిపై దాడులు పోలీస్ కేసులు నమోదవుతున్నాయని, ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు, రాష్ట్ర మంత్రి పదవి కాపాడుకోవడానికే అచ్చెన్నాయుడు నిత్యం జగన్మోహన్ రెడ్డిని తిడుతూ వైసిపి నాయకులు పైన కేసులు కట్టించడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు, వైఎస్ఆర్సిపి నాయకులు పై దాడులు, కేసులు ఆపకపోతే ప్రతి దాడులు చేయవలసి వస్తుందని




హెచ్చరించారు, పోలీసులు పసుపు రంగు వేసుకుని విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు, స్థానిక పోలీస్ అధికారులను ఉద్దేశిస్తూ రేపు వచ్చేది మా ప్రభుత్వం ఏపీలోనే కాదు ఇండియాలోనే ఉద్యోగం లేకుండా చేస్తామని హెచ్చరించారు, చట్టం పైన రాజ్యాంగం పైన విశ్వాసం లేకుండా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని దుయ్యబట్టారు

డి.ఎస్.పి, ఇద్దరు సిఐలు, ముగ్గురు ఎస్సైలు అచ్చెన్నాయుడు సామాజిక వర్గానికి చెందినవారని వీరందరూ మంత్రి కింద డఫేదారులుగా పనిచేస్తున్నారని ఆరోపించారు, టెక్కలి పోలీస్ స్టేషన్ లో ఏం జరుగుతుందో ఎస్పీ గారు దృష్టి సారించాలని కోరారు, పోలీసుల తీరు మారకపోతే పోలీస్ స్టేషన్ ముందు నిరసన చేపడతామని హెచ్చరించారు, తిరుపతి లడ్డూలో జంతుకొవ్వు ఉందని దుష్ప్రచారం చేసిన కూటమి నాయకులు లడ్డు వ్యవహారంలో కేంద్రం జోక్యం చేసుకొని డిఎస్పీ స్థాయి అధికారితో సహా 8 మంది అధికారులతో విచారణ చేస్తే లడ్డులో కొవ్వు పదార్థాలు లేవని సిట్ అధికారులు నివేదికలు అందజేశారని తెలిపారు, కూటమి నాయకులకు దమ్ముంటే సిట్ అధికారులు ఇచ్చిన నివేదికలు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు, తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని రాజకీయాలకు వాడుకోవద్దని హితవుపలికారు అంతకుముందు పాత బస్టాండ్ లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం ర్యాలీగా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా చేరుకొని రోడ్డుపై బైఠాయించి అంబేద్కర్ రాజ్యాంగం ముద్దు, రెడ్ బుక్ రాజ్యాంగం వద్దు అనే నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జెడ్పిటిసి దువ్వాడ వాణి, టెక్కలి, నందిగాం, ఎంపీపీలు ఆట్లసరోజిని, నడుపూరి శ్రీరామ్మూర్తి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, నాలుగు మండలాల సర్పంచులు వైఎస్ఆర్సిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంభువానిపాలెంలో ఘనంగా జరిగిన శ్రీశ్రీ పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలం గల రైవాడ పంచాయతీ శంభువానిపాలెం గ్రామంలో శ్రీ శ్రీ పరదేశమ్మ తల్లి తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది ఊరు ప్రజలంతా అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం జరిగిన ఎడ్లు పరుగుల పందెంలో గెలుపొందిన వారు మొదట బహుమతి లక్కవరం రెండో బహుమతి వావిలపాడు మూడో బహుమతి దేవరాపల్లి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన అనకాపల్లి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు కాణిపాక టెంపుల్ డైరెక్టర్ అనకాపల్లి జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు చల్లా నానాజీ కృష్ణవేణి ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు వీక్షించారు.

# అంబటి రాంబాబు వ్యాఖ్యలు ఖండించాలి

## --జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షులు చల్లా కృష్ణవేణి



**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలో రైవాడ గ్రామంలో మంగళవారం యాదవ సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి మాట్లాడుతూ తిరుపతి లడ్డు తయారు చేసే విషయంలో కల్తీ జరిగిందని తెలుగుదేశం పార్టీ ధర్నా చేస్తే ధర్నాలోకి వెళ్లి అంబటి రాంబాబు, చంద్రబాబు నాయుడు తల్లి పై చేసిన వ్యాఖ్యలు సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి మండిపడ్డారు.. గతంలో చంద్రబాబు నాయుడును 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు వైయస్సార్ పార్టీ నాయకులను లోకేష్ బాబు ఏరోజైనా ఇలాంటి సిగ్గుపడే మాటలు మాట్లాడలేదు. చంద్రబాబు నాయుడు తల్లిని అంబటి రాంబాబు ఆడిన మాటలు సరికాదని మహిళ సమాజాన్ని కించపరిచేలా మాటలు మంచి పద్ధతి కాదని కృష్ణవేణి ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉబ్బలింగేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే బండారు

## -స్వామివారికి పాలాభిషేకం, ప్రత్యేక పూజలు
## - ఆలయ అభివృద్ధికి, రహదారి నిర్మాణానికి హామీ
## - 'మనం' ప్రతినిధి, మాడుగుల

**దేవరాపల్లి మనం ప్రతినిధి:** మండలంలో రైవాడ గ్రామంలో మంగళవారం యాదవ సంఘ జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి మాట్లాడుతూ తిరుపతి లడ్డు తయారు చేసే విషయంలో కల్తీ జరిగిందని తెలుగుదేశం పార్టీ ధర్నా చేస్తే ధర్నాలోకి వెళ్లి అంబటి రాంబాబు, చంద్రబాబు నాయుడు తల్లి పై చేసిన వ్యాఖ్యలు సమాజం సిగ్గుపడేలా ఉన్నాయని జిల్లా యాదవ సంఘం మహిళా అధ్యక్షురాలు చల్లా కృష్ణవేణి మండిపడ్డారు.. గతంలో చంద్రబాబు నాయుడును 53 రోజులు అక్రమంగా జైల్లో పెట్టినప్పుడు వైయస్సార్ పార్టీ నాయకులను లోకేష్ బాబు ఏరోజైనా ఇలాంటి సిగ్గుపడే మాటలు మాట్లాడలేదు.




చంద్రబాబు నాయుడు తల్లిని అంబటి రాంబాబు ఆడిన మాటలు సరికాదని మహిళ సమాజాన్ని కించపరిచేలా మాటలు మంచి పద్ధతి కాద కృష్ణ వేణి ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానిక పోరుకు సై.. మాడుగులలో టీడీపీ 'ఆత్మీయ' సమర శంఖారావం!

## - ఉత్సాహంగా సాగిన టీడీపీ ఆత్మీయ సమావేశం
## - స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం ?

**మాడుగుల, ఫిబ్రవరి 03 (మనం ప్రతినిధి):**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం మాడుగుల పట్టణంలోని శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన "టీడీపీ ఆత్మీయ సమావేశం" అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.?కార్యకర్తలకు భరోసా.. అభివృద్ధికి బాట ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో పాటు టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు:విజయమే లక్ష్యం: గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో మనం అఖండ విజయం సాధించాలి. ఈసారి మాడుగుల పంచాయతీపై టీడీపీ జెండా ఎగరడం ఖాయం.అండగా ఉంటాం: కార్యకర్తలకు ఏ చిన్న ఇబ్బంది కలిగినా తాను అండగా ఉంటానని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.అభివృద్ధికి కట్టుబడి: మాడుగుల పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి తాను సంపూర్ణంగా కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.సమస్యలపై చర్చ - కమిటీకి అభినందనలు ˘ట్టణ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ పట్టణంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను బండారు సమీక్షించారు. కార్యకర్తలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి పార్టీని బలోపేతం చేస్తున్న పట్టణ కమిటీని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.?"మాడుగుల గడ్డ.. టీడీపీ అడ్డా అని నిరూపించే సమయం ఆసన్నమైంది. క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో ముందుకు సాగి అభివృద్ధిలో భాగస్వాములు అవుదాం." - బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్న ముఖ్య నేతలు:ఈ కార్యక్రమంలో



మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, మండల అధ్యక్షులు నందారపు సన్యాసిరావు, మండల కార్యదర్శి పుప్పాల రమేష్, కింతలి కోపరేటివ్ అధ్యక్షులు ఉండూరు దేముడు, కొట్నాల త్రినాధ్, లెక్కల కాశీబాబు, కార్యదర్శి వడ్డాది బాబుతో పాటు పెద్ద సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సేవకు సత్కారం గ్రామంలో సన్మానం



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 3 మనం ప్రతినిధి : మండలంలో రెవెన్యూ ఉద్యోగిగా నిరంతర సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందిన పసుపులేటి సూర్యనారాయణకు స్వగ్రామంలో ఘన సన్మానం జరిగింది. విధి నిర్వహణలో చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు ఆయనకు జిల్లా స్థాయిలో గుర్తింపు లభించింది. పాడేరు జిల్లా కేంద్రంలో జనవరి 26న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్న పసుపులేటి సూర్యనారాయణను, అదే ఆనందోత్సాహంతో స్వగ్రామమైన గూడెం కాలనీ గ్రామంలో రాజుల బాబు పండుగ సందర్భంగా గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తున్న సూర్యనారాయణ సేవలు ఆదర్శనీయమని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నతంగా రాణిస్తూ మండల ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. సన్మానం అనంతరం పసుపులేటి సూర్యనారాయణ మాట్లాడుతూ, విధి నిర్వహణలో తాను చేసిన శ్రమకు తగిన గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సత్కారం తనకు మరింత బాధ్యతను, ఉత్సాహాన్ని ఇచ్చిందని, అధికారులు, గ్రామస్తులు, మండల ప్రజల సహకారంతో మరింత చురుకుగా విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# గాజువాక నియోజకవర్గ అభివృద్ధిపై క్షేత్రస్థాయి పర్యటన.

## వీఎంఆర్డీఏ కమిషనర్‌తో కలిసి ప్రాంతాలను పరిశీలించిన పల్లా





**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 03 :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే శ్రీ పల్లా శ్రీనివాసరావు వీఎంఆర్డీఏ కమిషనర్‌తో కలిసి గాజువాక నియోజకవర్గంలో మంగళవారం పర్యటించారు. వీఎంఆర్డీఏ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, మౌలిక వసతుల అవసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గాజువాక అభివృద్ధికి సంబంధించి ప్రతి పనిలో స్పష్టత, పారదర్శకత, కాలపరిమితి తప్పనిసరిగా ఉండాలని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ఫలితాలు కనిపించాలంటే ప్రణాళికలతో పాటు కార్యాచరణ కూడా సమాంతరంగా సాగాలని సూచించారు. నియోజకవర్గ పరిధిలో పార్కింగ్, పిల్లల ఆటస్థలాల అభివృద్ధి విషయంలో తాత్కాలిక ఏర్పాట్లకు కాకుండా దీర్ఘకాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు తెలిపారు. పిల్లల ఆటస్థలాల్లో భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని, తక్కువ నాణ్యత గల భద్రతా నెట్‌లు లేదా సామగ్రి ఉపయోగించరాదని స్పష్టం చేశారు. ఆలయాల ముందు టైల్స్ ఏర్పాటు చేసే పనుల్లో కూడా ప్రజా ఉపయోగ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అయితే ఈ పనులకు సంబంధించి ఇప్పటివరకు కాలపరిమితి, బడ్జెట్ అంశాల్లో స్పష్టత లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వుడా కాలనీ అసోసియేషన్ కేసు నేపథ్యంలో కళాక్షేత్రం లీజ్ అంశాన్ని సమీక్షిస్తూ, అడ్డదిడ్డంగా లీజులు ఇచ్చే విధానాన్ని పూర్తిగా మానుకోవాలని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. చట్టపరమైన పరిశీలన అనంతరం ఓపెన్ పబ్లిక్ ఆక్షన్ నిర్వహించడమే పారదర్శక మార్గమని అభిప్రాయపడ్డారు. లీగల్ ఓపీనియన్, ఆక్షన్ టైమ్‌లైన్‌ను త్వరగా ఖరారు చేయాలని అధికారులను కోరారు. ఆదర్శ్ స్కూల్, స్టేడియం మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులపై జరిగిన చర్చల్లో కేవలం ప్రతిపాదనలకే పరిమితం కావడం పట్ల పల్లా అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంత నిధులు అవసరం, ఏ శాఖ లేదా వనరుల ద్వారా సమకూరుస్తారు అనే అంశాలపై ముందుగానే స్పష్టత ఉండాలని తెలిపారు. స్పష్టమైన కార్యాచరణ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యంగా చేపట్టాలని పల్లా శ్రీనివాసరావు సూచించారు. రోడ్లు ఏ విధంగా ఉండాలి, డ్రైనేజీ, లైటింగ్ వంటి అంశాలు ఎలా అమలు చేయాలనే విషయాల్లో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. అమలు చేసే ఏజెన్సీని కూడా స్పష్టంగా నిర్ణయించాలని అధికారులను కోరారు. 1--టౌన్ నుంచి యారాడ బీచ్ వరకు రోడ్డు అభివృద్ధి, అనుసంధాన బ్రిడ్జి ప్రతిపాదన గాజువాక పర్యాటకాభివృద్ధికి ఎంతో కీలకమని పల్లా శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. అయితే ఇది భారీ వ్యయంతో కూడిన ప్రాజెక్ట్ కావడంతో సాధ్యతా అధ్యయనం, అలైన్‌మెంట్, డీపీఆర్ పూర్తయిన తర్వాతే ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతిపాదనలకే పరిమితం కాకుండా కార్యాచరణతో ముందుకు రావాలని అధికారులను కోరారు. వీఎంఆర్డీఏ మీటింగ్ మినిట్స్‌లో ఒక అంశం పూర్తిగా నమోదు కాకపోవడాన్ని గమనించిన పల్లా శ్రీనివాసరావు, అధికారిక రికార్డుల్లో ఇలాంటి లోపాలు ఉండటం పరిపాలనా సమస్యలకు దారి తీస్తుందని తెలిపారు. వెంటనే స్పష్టత తీసుకురావాలని లేదా అజెండా అంశాలను సరిచేయాలని సూచించారు. మొత్తంగా అభివృద్ధి పనుల్లో ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రతి అంశానికి స్పష్టమైన నిర్ణయం, బాధ్యత వహించే అధికారి, కాలపరిమితి, బడ్జెట్ హెడ్ ఉండాలని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గాజువాక ప్రజలకు అభివృద్ధి ఫలితాలు ప్రత్యక్షంగా కనిపించాల్సిందేనని, అందుకు అధికారుల సమన్వయంతో వేగంగా పనులు పూర్తి చేయాలని తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ స్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం.



**విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3,:** ఉత్తరాంధ్ర , భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న సింహాచల క్షేత్రంలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభ నడుమ నిర్వహించారు. సింహగిరిపై వెలసిన స్వామివారి సన్నిధిలో జరిగిన ఈ దివ్య పరిణయ క్రతువు భక్తులకు కన్నుల పండువగా నిలిచింది. దేవస్థానంలో నిర్వహించే ఆర్జిత సేవల్లో అత్యంత విశిష్టమైనదిగా భావించే ఈ నిత్య కల్యాణాన్ని ఆలయ అర్చక స్వాములు పాంచరాత్రాగమ శాస్త్ర విధానంలో, సకల వైష్ణవ సంప్రదాయాలను అనుసరించి నిర్వహించారు. కల్యాణ మండపంలో వేద మంత్రాలు మార్మోగుతుండగా... ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవార్ల సమేతంగా, ఉత్సవమూర్తి అయిన శ్రీ గోవిందరాజస్వామి వారిని మండపంలో దివ్యంగా అధిష్టింపజేశారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో ప్రారంభమైన ఈ క్రతువులో అర్చక స్వాములు భక్తుల గోత్ర నామాలతో సంకల్పం చేసి అంకురార్పణ గావించారు. అనంతరం స్వామివారికి, అమ్మవార్లకు కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ వంటి వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల నడుమ అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల శిరస్సుపై జీలకర్ర-బెల్లం (మధుపర్కం) ఉంచిన సుముహూర్తాన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. మాంగళ్యధారణ ప్రక్రియ అనంతరం, లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ స్వామి వారి తలంబ్రాల వేడుకను కనుల విందుగా జరిపించారు. ముత్యాల తలంబ్రాలు సింహగిరిపై కురుస్తుంటే భక్తులు ఆనంద డోలికల్లో తేలియాడారు. చివరగా మంత్రపుష్పం సమర్పించి, సర్వజన సంక్షేమాన్ని కాంక్షిస్తూ మంగళాశాసనాలు పలికారు. ఈ పవిత్ర కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి అనుగ్రహ సూచకంగా శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను ఆలయ అర్చక స్వాములు అందజేశారు. అనంతరం వారికి అంతరాలయ దర్శనం కల్పించారు. ?ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి శ్రీమతి ఎన్ సుజాత మాట్లాడుతూ “సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం. ఈ సేవలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కృపతో సకల ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యాలు సిద్ధించాలని, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నాము అని తెలిపారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



**అల్లూరి సీతారామరాజు జిల్లా** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మండల విద్యాశాఖ అధికారి 1, కోడా. కృష్ణమూర్తి, 2, బి. త్రినాధరావు చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీని మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కోడా. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా వృత్తి పట్ల అంకితభావంతో నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని. సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ సంఘం నాయకులు చర్చించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సంఘం భలే ప్రయత్నం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్. రామారావు, మండల బాడీ సభ్యులు కే సూర్యనారాయణ, వల్లంగి. నాగేశ్వరరావు, ధనుర్ జాయ్, నా రాజీ రాంచందర్, పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం



**విశాఖ పట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3** విశాఖపట్నంలోని మల్కాపురం ప్రాంతంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీన పరుచ ుకున్నారు. రేషన్ బియ్యాన్ని తరలిస్తూ నగదు సంపాదించిన అక్రమార్కులు వివిధ ప్రాంతాల్లో సేకరించిన వేయి కేజీల రేషన్ బియ్యంను పోలీసులు పట్టుకున్నారు. పీడీఎస్ రేషన్ బియ్యంను తరలిస్తున్న అచ్చిబాబు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. అక్రమ రేషన్ బియ్యం తరలిస్తే చర్యలు తప్పు అని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు

# రోడ్డు ప్రమాద బాధితులకు పరిహారం అంద జేత

విశాఖపట్నం మనం ఉత్తరాంధ్ర ప్రాంతీయ ప్రత్యేక ప్రతినిధి ఫిబ్రవరి 3: విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేస్తున్నారు. ఈ సహాయక కేంద్రం తీసు కున్న చర్యల ఫలితంగా, ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలోహిట్ అండ్ రన్ కేసులో చనిపోయిన విశాఖపట్నం సిటీ ఆదర్శనగర్, ఓల్డ్ డైరీ ఫారం, ఇందిరానగర్ ,నివాసి అయిన కొల్లి. వెంకటరమణ చనిపోయి నందున , అతని కుమారుడైన కొల్లి. అనిల్ కుమార్ కి, 2 లక్షలు. ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో గాయపడినదొలపల్లి .పవన్ జోడు గుళ్ళపాలెం, విశాఖపట్నం సిటీ, అను వారికి, :50,000/-మొత్తం రెండు లక్షల 50 వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల కు, నేరుగా నగదు జమ చేశారు. ఇంతవరకు విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో ఇప్పటివరకు113 మంది బాధితులకు మొత్తం రూ. 94,00,000/-పరిహారం అందజేయడం జరిగిందన్నారు. ఈకేసుల్లో , పరిహారం కోసం, ఎవరైనా సహాయం కొరకు, విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆఫీస్, గ్రౌండ్ ఫ్లోర్ లో ఏర్పాటు చేసిన “రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం,” నందు గాని , లేదా టోల్ ఫ్రీ నెంబర్ 79950 95793కి గాని సంప్రదించాలని కోరారు.

# మత్తు మహమ్మారి నుండి యువతను కాపాడుకుందాం!





**ముంచంగిపుట్టు మనం ప్రతినిధి ఫిబ్రవరి 3 :** యువత భవిష్యత్తును చిదిమేస్తున్న గంజాయి మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ నడుం బించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) పిలుపు నిచ్చింది. యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం ముంచింగి పుట్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జోలాపుట్ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల లబ్బూరు పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం అవుతుందని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు, సీసా గోపి మాట్లాడుతూ:- ప్రస్తుత కాలంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ విలువైన ఆరోగ్యాన్ని, జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా మత్తులో పడి సంఘ విద్రోహ శక్తులుగా మారుతున్నారని వారు హెచ్చరించారు. గంజాయి, మద్యపానం వంటి దుర్వ్యసనాలను తరిమికొట్టే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది అని విద్యార్థులు తమ స్నేహితులకు, గ్రామాల్లోని యువతకు గంజాయి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని, వ్యసనాలకు దూరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన, నేర రహిత సమాజం సాధ్యమవుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.భాస్కర రావు, యుటిఎఫ్ ఏయస్ఆర్ జిల్లా కార్యదర్శి గల్లెల.ప్రసాద్, యుటిఎఫ్ మండల నేతలు దయానిధి, కె.సిద్దేశ్వర రావు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు
# అంబటి రాంబాబుకు వ్యతిరేకంగా 'లక్ష సంతకాల సేకరణ'



**దేవరాపల్లి మనం ఫిబ్రవరి 3:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అసభ్యకర వ్యాఖ్యలు రాజకీయ దుమారాన్ని రేపుతు న్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, దేవరాపల్లి మండలంలో భారీ నిరసన కార్యక్రమానికి కూటమి నాయకులు శ్రీకారం చుట్టారు.

**తారువ గ్రామంలో శ్రీకారం...**అంబటి రాంబాబు వైఖరిని నిరసిస్తూ నేడు మండలంలోని తారువ గ్రామంలో "లక్ష సంతకాల సేకరణ" కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు టీడీపి గ్రామ శాఖ అధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు ప్రకటించారు. ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండాలి కానీ, వ్యక్తిగత దూషణలు మరియు అసభ్యకర పదజాలం వాడటం గర్హనీయమని ఆయన మండిపడ్డారు.

**కార్యక్రమ ముఖ్యాంశాలు:** లక్ష్యం: నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష మందితో సంతకాలు చేయించి నిరసన తెలపడం.వ్యాప్తి: ఈ సంతకాల సేకరణ కేవలం తారువ గ్రామానికే పరిమితం కాకుండా, నియోజకవర్గం మొత్తం కొన సాగుతుంది.భాగస్వామ్యం: తెలుగుదేశం, జనసేన, మరియు బిజెపి (కూటమి) నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. "ముఖ్య మంత్రి హోదాలో ఉన్న వ్యక్తిపై నీచమైన వ్యాఖ్యలు చేయడం అంబటి రాంబాబు అహంకారానికి నిదర్శనం. ప్రజలందరూ ఈ సంతకాల సేకరణలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలి."అల్లు సరోజ శ్రీనివాసరావు, టీడీపీ నేత.విజయవంతం చేయాలని పిలుపు...ఈ కార్యక్రమానికి నియోజక వర్గంలోని కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు సామాన్య ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సరోజ శ్రీనివాసరావు విలేకరుల సమావేశంలో కోరారు. రాజకీయాల్లో సంప్రదాయాలను తుంగలో తొక్కిన వారికి ఈ సంతకాల సేకరణ ద్వారా బుద్ధి చెబుతామని వారు హెచ్చరించారు.

# రైతుల ముంగిటకే భూమి హక్కు పత్రాలు..
# వాకపల్లిలో పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు



దేవరాపల్లి, ఫిబ్రవరి 03 (ప్రతినిధి): మండలంలోని వాకపల్లి గ్రామంలో మంగళవారం 'మీ భూమి-మీ హక్కు' పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం పండుగలా జరిగింది. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ఈ కార్యక్రమానికి హాజరై, లబ్ధిదారులైన రైతులకు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు.భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం:ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు తమ భూమిపై పూర్తి స్థాయి భద్రత కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత తీసుకువస్తూ, అర్హులైన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్ర మంలో దేవరాపల్లి తాసిల్దార్ లక్ష్మి తో పాటు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు, రైవాడ ప్రాజెక్టు చైర్మన్ పోతల పాత్రుడు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ, జనసేన మండల అధ్యక్షులు రామ్మూర్తి నాయుడు పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎంపిటిసి పెనుగంటి సింహాచలం నాయుడు, దోగ్గ దేముడు నాయుడు, ఎంపిటిసి జి భాస్కరరావు, చామంతులు సన్యాసిరావు (బాలు), రాజునాయుడు, పూడి సత్యారావు, బుదిరేట్ల అప్పారావు, కోటిపల్లి నాయుడు, అల్లు శ్రీనివాసరావు, బండారు రామారావు, రాయపురెడ్డి ఈశ్వరరావు, లెక్కల సత్యనారాయణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గూడెం కాలనీలో ఘనంగా అడవి రాజులబాబు పండగ

## ఆచార సాంప్రదాయాలకు ప్రతీకగా తరతరాల పండుగ వేడుకలు



గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 3 మనం ప్రతినిధి :మండలంలో గూడెం కాలనీ గ్రామంలో సంప్రదాయ వైభవాన్ని చాటుతూ అడవి రాజులబాబు పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తరతరాలుగా వస్తున్న ఆచార సాంప్రదాయాలకు సూచికగా నిలిచే ఈ పండుగ సందర్భంగా అడవి రాజులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విందు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ వేడుకకు గ్రామస్తులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. పండుగ సందర్భంగా గూడెం కాలనీ గ్రామం పండుగ శోభను సంతరించుకుంది. యువతి--యువకులు ప్రదర్శించిన సంప్రదాయ దింస నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించాయి.ప్రతి ఏటా నిర్వహించే ఈ కార్యక్రమానికి ఈసారి కూడా వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. కోలాహలంగా సాగిన ఈ వేడుకలకు వివిధ కార్యాలయాల అధికారులు, చుట్టుపక్కల గ్రామస్తులు అతిథులుగా హాజరై విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆటపాటల మధ్య ఆనందోత్సాహాలతో జరిగిన ఈ కార్యక్రమం గ్రామంలో ఉత్సవ వాతావరణాన్ని నెలకొల్పింది.ఈ పండుగను విజయవంతంగా నిర్వహించడంలో గ్రామ పెద్దలు సేవా రాజేరావు, ముక్కలి కామేశ్వరరావు, మొక్కలి గణేశ్వర రావు, పసుపులేటి సూర్యనారాయణ, అలాగే చైతు, ప్రేమ్ కుమార్, భాస్కర్, కృష్ణతో పాటు స్థానిక యువకులు ముఖ్యపాత్ర పోషించారు. వారి సమిష్టి కృషితో అడవి రాజుల బాబు పండగను ఘనంగా, విజయవంతంగా పూర్తి చేశారు. సాంప్ర దాయాలకు అద్దం పట్టేలా నిర్వహించే ఇటువంటి కార్యక్రమాలు కుటుంబాల కలయికకు ఎంతగానో దోహదపడతాయని పెద్దలు అభిప్రాయపడ్డారు. గిరిజన ప్రాంతాలలో ఆచార సాంప్రదాయాల బద్దంగా నిర్వహించే కార్యక్రమాలకు ప్రభుత్వాలు అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



**మంచంగి పుట్టు మనం ప్రతినిధి పిబ్రవరి 3 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో మండల విద్యాశాఖ అధికారి 1, కోడా. కృష్ణమూర్తి, 2, బి. త్రినాధరావు చేతుల మీదుగా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం డైరీని మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కోడా. కృష్ణమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా వృత్తి పట్ల అంకితభావంతో నిబద్ధతతో అంకితభావంతో పనిచేసే గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని. సమయపాలన పాటించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ సంఘం నాయకులు చర్చించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా సంఘం భలే ప్రయత్నం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎన్. రామారావు, మండల బాడీ సభ్యులు కే సూర్యనారాయణ, వల్లంగి. నాగేశ్వరరావు, ధనుర్ జాయ్, నా రాజీ రాంచందర్, పాల్గొన్నారు.

# నష్టపోయిన కాఫీ రైతుల గోడు పట్టించుకోని అధికారులు

## ?జాతీయ రహదారి పనులతో తోటలు ధ్వంసం...
## నష్టపరిహారం కోసం రోడ్డెక్కిన రైతులు



**గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 3 మనం ప్రతినిధి :** మండలంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల కారణంగా కాపీ తోటలు పూర్తిగా నష్టపోయిన రైతులకు అందించాల్సిన నష్టపరిహారాన్ని అధికారులు పట్టించుకోవడం లేదని రంపులు--జడుమూరు గ్రామాల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవనాధారమైన కాఫీ తోటలు ధ్వంసమైన ప్పటికీ, నెలలు గడుస్తున్నా నష్టపరిహారం అందకపోవడంతో రైతులు ఆందోళన బాట పట్టారు.రహదారి పనుల ప్రారంభ సమయంలో నష్టపరిహారం తప్పకుండా అందిస్తామని అధికారులు హామీ ఇచ్చారని రైతులు గుర్తు చేస్తున్నారు. అయితే పనులు సాగుతున్నా, పూర్తయ్యే దశకు చేరుకున్నా ఇప్పటివరకు బాధిత రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని వారు ఆరోపించారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా "ఇదిగో--అదిగో" అంటూ కాలయాపన చేయడం తప్ప పరిష్కారం లేదని వాపోయారు.ఈ నిర్లక్ష్యానికి నిరసనగా మంగళవారం జాతీయ రహదారిపై రైతులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. రంపులు, జడుమూరు గ్రామాలకు చెందిన రైతులతో పాటు స్థానిక నాయకులు పాల్గొని అధికార యంత్రాంగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే తప్ప తమ సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని రైతులు విమర్శించారు.పెదవలస ప్రాంతంలో కొందరు రైతులకు మాత్రమే నష్టపరిహారం నగదు జమ చేసి, అదే మండలంలోని రంపులు-జడుమూరు రైతులను విస్మ రించడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఒకే రహదారి ప్రాజెక్టులో నష్టపోయిన రైతులకు ఒకే న్యాయం ఎందుకు వర్తించడంలేదని ప్రశ్నించారు. వారం రోజుల్లో నష్టపరిహారం జమ చేయకపోతే మండలంతో పాటు జిల్లా స్థాయిలోనూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు వసుపరి తిమోతి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ త్రిమూర్తులు, జనసేన నాయకులు ప్రసాద్ పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాలు మరింత ఉద్ధృతం అవుతాయని నాయకులు హెచ్చ రించారు. ఈ అంశంపై అధికారులకు వివరణ కోరగా స్థానిక తహసిల్దార్ అన్నాజీరావు స్పందిస్తూ, జాతీయ రహదారి పనుల వల్ల నష్టపోయిన రైతుల వివరాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. మరోసారి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, పది రోజులలోగా నష్టపరిహారం నగదు జమ అయ్యే అవకాశం ఉందని రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.